PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాద్ – శుక్రవారం – 12-9-1986 – సంపుటం: 73 – సంచిక 159 – పుటలు: 8 – వెల: 70 పైసలు – ★ HYDERABAD EDITION

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసినీవార్తలతో వెలువడుచున్నది.
తప్పక చదవండి

సంగ్రామ పరిషత్ ఆందోళన విరమణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 11:

వెనుకబడిన తరగతుల వారికి హెచ్చించిన రిజర్వేషన్లకు మద్దతుగా ఆందోళన జరుపుతున్న సమసంగ్రామ పరిషత్‌కు రాష్ట్రప్రభుత్వానికి మధ్య నేటి రాత్రి రాజీ కుదిరింది.

ప్రభుత్వంలో కుదిరిన ఒప్పందం దృష్ట్యా తాము జరుపుతున్న ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సమసంగ్రామపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య విలేకరులకు తెలిపారు. అయితే ఒప్పందం పట్టితంగా సంగ్రామ పరిషత్ ఆందోళనను విరమించిందని ముఖ్యమంత్రి కార్యాలయం జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

హైకోర్టుతీర్పు తర్వాత ఉత్పన్నమైన పరిస్థితిపై ముఖ్యమంత్రితో మూడుసార్లు జరిపిన చర్చలతో వెనుకబడిన తరగతులకు ప్రయోజనం కలిగించాలనే తపన ప్రభుత్వానికి ఉన్నట్లు గమనించామని శ్రీ కృష్ణయ్య పేర్కొన్నారు.

వెనుకబడినతరగతుల సంక్షేమానికి శ్రీ రామారావు కట్టుబడి ఉన్నారని తాము గమనించామని పరిపత్తు అన్ని డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించినందుకువల్ల తాత్కాలికంగా ఆందోళనను వాయిదా వేస్తున్నామని చెప్పారు.

వెనుకబడిన తరగతులకు చెందిన హైకోర్టు న్యాయమూర్తితో కొత్త కమిషన్‌ను నియమించగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కమిషన్‌లో వెనుకబడిన తరగతులకు చెందిన ఒక సభ్యుడు కూడా ఉంటారని చెప్పారు. కమిషన్ నిపాదిలను మూడు నెలలోపల ఇవ్వాలని. ఇచ్చిన వెంటనే ప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని కోరినట్లు చెప్పారు.

కమిషన్‌ను ప్రభుత్వం నియమించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన పరిశీలనాంశాలను గమనించి అవసరమనుకుంటే ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. అప్పటివరకు జనచైతన్య ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్ళాలన్న కోర్కెను వదులుకున్నట్లు చెప్పారు.

సుప్రీం కోర్టుకు పోవాలన్న కోర్కెలో రాజకీయం తప్ప వాస్తవం లేదని గమనించామని అయన అన్నారు. మురళీధరరావు కమిషన్‌నివేదికలో లోపాలున్నాయని, సుప్రీం కోర్టుకు వెళితే కాలయాపన జరగటకు కాక కొట్టివేస్తే కొత్త కమిషన్‌ను లేవడానికి కూడాఅస్కారం ఉండదని అయన చెప్పారు.

ఒప్పందం వివరాలు

వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లను హెచ్చించే విషయం విచారణ చేయడానికి హైకోర్టు లేక సుప్రీం కోర్టుకు చెందిన ప్రస్తుత న్యాయమూర్తితో గానిలేక రిటైర్డ్ న్యాయమూర్తితో గాని కమిషన్‌ను నియమించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది. కమిషన్ సభ్యులలో వెనుకబడిన తరగతులకు చెందిన ఒక ప్రముఖుడిని సభ్యుడిగా నియమిస్తాడు. ఈ కమిషన్ సముచితమైన వ్యవధిలో నివేదిక ఇవ్వవలసి ఉంటుంది.

వెనుకబడిన తరగతులకు అందుతున్న ప్రయోజనాలగురించి పరిశీలించడానికి విశ్లేషించడానికి వెనుకబడిన తరగతుల డైరెక్టరేట్‌లో ఒక విభాగాన్ని ఏర్పాటు చేస్తాడు.

రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో ఒక్కొక్కటి చొప్పున వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తాడు. ప్రస్తుతమున్న బి. సి. హాస్టళ్ళ సంఖ్యను ఈ సంవత్సరంలో 200 కు పెంచుతారు. హాస్టళ్ళలో అదనంగా పదిపేం సీట్లను కూడా హెచ్చిస్తాడు.

హాస్టళ్ళలో విద్యార్థులకు ఇచ్చే పాకెట్ మనీని నెలకు 25 నుంచి 40రూపాయలకు పెంచుతాడు. ఎస్.సి., ఎస్.టి: విద్యార్థులకు కూడా దీనిని వర్తింపజేస్తాడు.

అందోళనవల్ల జూలై 5వతేదీ తర్వాత వాయిదాపడిన డిగ్రీ వృత్తిపరమైన సాంకేతిక పరమైన కోర్సుల పరీక్షలను విద్యాసంవత్సరం నష్టపోకుండా త్వరలో నిర్వహిస్తాడు. ఉద్యోగాలకు సంబంధించిన పరీక్షల నిర్వహణ విషయంలో తగు అవసరమయిన చర్యలను తీసుకుంటాడు. ఆదేశాలన్నీ తక్కువైతే సరిచేస్తాడు. అందోళన సందర్భంగా పెట్టిన కేసులను ఉపసంహరిస్తాడు.

ఒప్పందాన్ని మేము గుర్తించం

ప్రభుత్వంతో సంగ్రామ పరిషత్‌కు కుదిరిన ఒప్పందాన్ని తాము గుర్తించబోమనీ, ఆ ఒప్పందమే దురదృష్టకర పూరితమైనదని రాష్ట్ర బి. సి. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామ్మూర్తి వాఖ్యానించాడు.

వెనుకబడిన తరగతులవాడు సంగ్రామ పరిషత్ అధ్యక్షుడు శ్రీ కృష్ణయ్యకు తప్పకుండా తగిన గుణపాఠాన్ని నేర్పుతారని అయన పేర్కొంటూ కొత్త కమీషన్ వేయటాన్ని తాము అంగీకరించమన్నాడు.

అందోళనకరంగా ధరల పెరుగుదల

బొంబాయి, సెప్టెంబర్ 11

ధరల సూచీ పెరగడం మందగించినప్పటికీ కొన్ని సరుకుల ధరలు అందోళనకరంగా పెరుగుతున్నాయని రిజర్వ్ బాంకు 1986_87 వార్షిక నివేదికలో పెర్కొనింది.

బియ్యం గోధుమవంటి ప్రాథమిక సరుకుల ధరలు బాగా పెరిగాయి. 85_86లో బియ్యంధరలు కొద్దిగా పడిపోయాయి. గోధుమ ధరలు కొద్దిగా పెరిగాయి.

పండ్లు కూరగాయల ధరలు గతఏడాది 11.1శాతం పెరగగా ఈ ఏడాది 21.8 శాతం పెరిగాయి. బొగ్గుధర గత ఏడాది 13.6శాతం పెరిగింది. పత్తిధర గత ఏడాది 7శాతం పెరగగా ఈ ఏడాది 28.2 శాతం పెరిగింది.

మొత్తంమీద ధరల సూచి 1984_85 లో 6.1 శాతంపెరగగా86_87లో 7.5నెరిగింది, వినిమయదారులు చెల్లించే ధరల సూచీ కూడా యిదే విధంగా పెరుగుతూవుంది పరిశీలనగా వివిధ సరుకుల విస్తారిత ధరలలో మార్పులు చేయవలసి. వచ్చింది, బరీన్ నూనెవిత్తులకు కనీస మద్దతు ధరలు పెంచబడినవి. ధాన్యం నేకరణ ధరలు పెంచబడినవి.

గత రెండు సంవత్సరాలలో కంటే 86_87 లో దేశ ఆర్థిక వ్యవస్థపని చేయడం మెరుగ్గావుంటుందనిరిజర్వ్‌బాంకు నివేదికలో పేర్కొంది. ఈ ఏడాది వర్షాలు బాగా వుండవచ్చనిఅంచెనా రెండేళ్ళక్రితే చెడ్డదుంకు ద్యావు.దడుల. గత రెండేళ్ళ

ఈ ఏడాది వ్యవసాయోత్పత్తి పెరుగుదల రేటు ఎక్కువగా వుంటుందని పేర్కొంది.

86_87లో పరిశ్రమల అభివృద్ధి చాలా వరకు ప్రాతిపదిక వసతుల కల్పన పరిశ్రమల కృషిపై ఆధారపడి వుంటుంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడి వుంటుంది. 85_86లో నిజమైన జాతీయాదాయం4శాతంవుంటుంది. ఇలాయిది 5 శాతానికంటే తక్కువగా వుండటం యిది వరుసగా రెండవ సంవత్సరం.

తరగతులను బహిష్కరిస్తున్న కోఠి మహిళా కళాశాల విద్యార్థినులు.(10 వ తేదీ సమితి తుది నిర్ణయం వార్త 5వ పేజీలో)

తరగతులకు హాజరవండి: సాయి కిశోర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 11:

సంఘర్షణ సమితి ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నందు వల్ల విద్యార్థులంతా తరగతులకు హాజరవ్వాలని సమితి అధ్యక్షుడు డా. వై. సాయికిశోర్ చౌదరి విజ్ఞప్తిచేశాడు.

ప్రభుత్వంలో ఒక వొప్పందం కుదరటం మూలాన్నే తాము ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయాల్సి వచ్చిందనీ, ఈ వొప్పందం సభ్యులందరి సమక్షంలోనే జరిగిందనీ, ఒక వేళ ప్రభుత్వం దీనిని అమలు పరచకపోతే తిరిగి ఉద్యమాన్ని కొనసాగిద్దామనే నిర్ణయాన్నే ఇదివరకు కూడ వెల్లడించామని శ్రీ చౌదరి పేర్కొన్నాడు.

అయితే నిన్నరాత్రి రెడ్డి హాస్టల్‌లో సమావేశమైన కొందరు కార్యకర్తలు ఉద్యమం కొనసాగుతుందని చేసిన ప్రకటన ఇవాళ తన దృష్టికి రావడం వల్లనే ఉద్యమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు మరోమారు స్పష్టం చేస్తున్నానని శ్రీ చౌదరి చెప్పాడు.

ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ యు.వి. రాఘవేంద్రరావు నుంచి లిఖితపూర్వకమైన వివరణకూడ తమకందిందని అయన తెలిపాడు.

అధికార ప్రతినిధి వివరణ

తరగతుల బహిష్కరణ కొనసాగించాలని నవసంఘర్షణసమితికి చెందినకొందరు సభ్యులు నిర్ణయించడం పొరపాటు అవగాహనతో కూడుకున్నదేకాక దురదృష్టకరమయినదని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

నవ సంఘర్షణ సమితికి ముఖ్యమంత్రి మధ్య జరిగిన ఒప్పందం ప్రతివి తొమ్మిదవ తేది రాత్రే సమితి కోర్కెమేరకు పత్రికలకు విడుదలచేశారని ప్రతినిధి వివరించాడు.

ప్రభుత్వ అధికార ప్రకటనపై ముఖ్యమంత్రి కార్యదర్శి సంతకంచేసి 9వతేదీ సమితి అధ్యక్షుడికి సభ్యులకు పంపారని తెలిపాడు.

ఒప్పందాలపైన,అవగాహనలపైన ముఖ్యమంత్రిగాని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగాని ఎన్నడూ సంతకం చేయరని ప్రభుత్వం అనుమతించిన అధికార ప్రతినిధి సంతకం చేస్తారని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కొందరు సమితి సభ్యుల ఆరోపించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నాడు. ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని ముఖ్యమంత్రి పట్టుదలగా ఉన్నారని సమితి నాయకులు కూడా అదే పట్టుదలను ప్రదర్శించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడగలరని ఆశిస్తున్నట్లు ప్రతినిధి చెప్పాడు.

'వివేకానందుని సంగతి తేలనివ్వండి'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 11:

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల హెచ్చింపుపై సాగుతున్న వివాదంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అసలు వైఖరి ఏమిటో స్పష్టమైన తర్వాతే కాంగ్రెస్ పార్టీ వైఖరిగురించి వెల్లడిస్తామని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు నేడు పేర్కొన్నాడు.

రిజర్వేషన్‌లపై కాంగ్రెస్‌పార్టీ వైఖరి గురించి విలేఖరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాన్ని దాటవేస్తూ ఆయన ఈ విధంగా అన్నాడు.

రిజర్వేషన్‌ల హెచ్చింపు ఉత్తర్వును హైకోర్టు కొట్టివేసినందువల్ల సుప్రీం కోర్టుకు వెళ్ళమని అడుగుతారా అని ప్రశ్నించగా ఆయనే వెళ్ళనని చెబుతుంటే నేనెందుకు అడగాలని (శ్రీ వెంగళరావు) చెప్పారు.

రిజర్వేషన్ల హెచ్చింపు మీ పార్టీ సమర్థించింది కదా అని ఒక విలేఖరి అనగా మేమెప్పుడు సమర్థించాం అని అయన ఎదుడు ప్రశ్నించాడు. అసెంబ్లీలో మీ పార్టీ వాడు కొందరు సమర్థించాడు అని అన్నప్పుడు సి.ఎల్.పి.యే కదా అని అన్నాడు.

సి.ఎల్.పి.కి పి.సి.సి.కి విభేదాలున్నాయా అనితనగా లేవని అయన ఐదు లిచ్చాడు మీ పార్టీ వైఖరి స్పష్టం చేయకుండానే మీపార్టీకి చెందిన డాక్టర్ రాజశేఖరరెడ్డి, శ్రీ మబ్బురామిరెడ్డి, శ్రీ వి. హనుమంతరావు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సమర్థిస్తూ పరస్పరం విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు కదా అని విలేఖరులు ప్రస్తావించినప్పుడు అవన్నీ వాడు వ్యక్తిగత హోదాతో చేస్తున్నారని అయన అన్నాడు.

కాంగ్రెస్‌పార్టీ వైఖరి గురించి విలేకరులు గుచ్చి గుచ్చి అడగగా "వస్తెందుకు అడుగుతున్నాడు, వివేకానందుడినే అడగండి. మండల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ ప్రయోజనాల కోసం చేశారు అని అయన బదులిచ్చాడు. రిజర్వేషన్‌లు హెచ్చించేముందు రాజకీయ పార్టీలకు మేధావులను, పత్రికలవారిని ఎందుకు పిలవలేదు. అని ఆయన ప్రశ్నించాడు.

రిజర్వేషన్లను హెచ్చించిన తర్వాత "కర్తనునేను, చేసేదినేను అనుభవించేది మీరు" అని అన్నారని, అందువల్ల చేసుకున్న అయన అనుభవించనీ అని శ్రీ వెంగళరావు వ్యాఖ్యానించాడు.

మామూలు బస్సులు తగ్గించి ఎయిర్ బస్సులు ఎక్కువ చేస్తే బాగుంటుంది కదా !

ఎ. వి. ఎస్. రెడ్డి సస్పెన్షన్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 11:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును, ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శిస్తూ ప్రకటనచేసి వివాదాస్పదలైన పంచాయితీరాజ్ కమీషనర్ శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నేడు సస్పెండ్ చేసింది. సస్పెన్షన్‌పై వ్యాఖ్యానిస్తూ తాను ప్రకటనచేసిన 40 రోజుల తర్వాత ఈ చర్య తీసుకున్నందువల్ల ముఖ్యమంత్రి మనసులో ఏముందో తాను చెప్పలేనని శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రులైతే ప్రధానిని పేడు పెట్టి విమర్శించవచ్చు, గవర్నర్లనైతే మంత్రులు ముఖ్యమంత్రులు విమర్శించడమే కాదు అభ్యంతరకరమైన పదజాలంతో తిట్టనూవచ్చు. అయితే రాష్ట్రం సంక్షోభంలో, కలుషితమైన వాతావరణంలో చిక్కుకొని ఉన్నప్పుడు బాధ్యతగల పౌరుడిగా ఒకసంస్థ అధ్యక్షుడిగా దేశానికి ఇంత బయటగల ప్రమాదాలను గుర్తుచేసి సామరస్యంగా ఉండేందుకు ఉద్యోగుల నైతికస్థైర్యాన్ని కాపాడేందుకు వివిధ వర్గాల ప్రజలకు కనీసం విజ్ఞప్తి చేసే స్వాతంత్ర్యం కేవలం ఉద్యోగిని అయినందువల్ల నాకు ఉండదా" అని అయన ప్రశ్నించాడు. "నీతినియాయితీలతో అటుదేశానికి, ఇటు ప్రభుత్వానికి సేవ చేసిననప్పటికీ స్వాతంత్ర్యం వచ్చిన నాలుగుదశాబ్దాల తర్వాత కూడాఎడురయ్యే పరిస్థితి ఇదా" అయన ఆశ్చర్యం ప్రకటించాడు.

నలభయి రోజుల క్రితం నేను చేసిన ప్రకటనలోని అంశాలను, ఆ తర్వాత జరిగిన సంఘటనలను ఒక్కసారి మనసం చేసుకోవాలని చైతన్యవంతులయిన ప్రజలకు విజ్ఞప్తి చేయడం తప్ప తాను చెప్పగలిగింది ఎక్కువగా ఏమీ లేదని అయన అన్నాడు. అంతరాత్మ ప్రబోధం ప్రకారమే నేను పిలుపు ఇచ్చాను. దానికి పూర్తిగా కట్టుబడి ఉంటాను అని అయన స్పష్టం చేశాడు. ఈ మహోన్నత భారతదేశంలో న్యాయానికి ఇంకా స్థానం ఉందని గట్టిగా నమ్ముతున్నానని, న్యాయం కొసం శాంతియుతంగా పోరాడుతామని అయన ప్రకటించాడు.

సస్పెన్షన్‌పై వ్యాఖ్యానిస్తూ తాను పనిచేసిన రెజిమెంట్ విధి నిర్వహణలో చనిపోవడం గొప్ప భాగ్యమనే ధర్మం ఆధారంగా సేవచేసిందని, ఆ ఆదర్శానికి తాను ఇంకా కట్టుబడి ఉన్నానని అయన అన్నాడు.

వివాదాస్పదమైన ప్రకటనలు చేయడం శ్రీఎ.వి.ఎస్. రెడ్డికిది కొత్తకాదు. 1982లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును కూడా ఇప్పటి మోస్తరుగానే విశితంగా విమర్శించి సంచలనంసృష్టించాడు. అయితే అనాటి ప్రభుత్వం ఎ చర్య తీసుకోలేదు. ఇప్పుడు మళ్లీ అదేరీతి ప్రకటన చేసి తెలుగుదేశం ప్రభుత్వం అగ్రహానికి గురయ్యాడు.

పంచాయితీ రాజ్‌శాఖ కమీషనర్ శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డిని సస్పెండ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని మాజీ సైనికోద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శంకరరావు ప్రభుత్వాన్ని కోరాడు.

సస్పెన్షన్ ఉత్తర్వును వెంటనే రద్దు చేయకపోతే ఎడురయ్యే తీవ్రపరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన తీవ్రంగా హెచ్చరించాడు.

శ్రీ ఎ. ఎస్. రెడ్డికి జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటిస్తూ సమైక్యంగా పోరాడమని ఆయన మాజీ సైనికులకు విజ్ఞప్తి చేశాడు.

ప్రభుత్వ ప్రకటన

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి కమీషనర్ శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డి (ఐ.ఎ.ఎస్)ను సస్పెండ్‌చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకు ముఖ్యమంత్రిని కించపరుస్తూ, శ్రీ రెడ్డిపై క్రమశిక్షణ చర్య తీసుకోవడానికి నాందిగా ఆయనను సస్పెండ్ చేసినట్లు ప్రభుత్వం గుడువారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

సర్వీసులో గల ఉద్యోగి ప్రభుత్వ విధానాలను విమర్శించడమే గాక, ముఖ్యమంత్రిని అగౌరవపరిచే విధంగా ప్రకటన చేయడం కూడని పని అనీ అందువల్ల అఖిల భారత సర్వీసు (ప్రవర్తన) నియమావళిలోని 3_7 నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై క్రమశిక్షణ చర్య తీసుకోవడం పెండింగ్‌లో వుండగా ఇప్పుడు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ఆ ప్రకటనలో తెలియజేసింది.

శ్రీఎ.వి.ఎస్. రెడ్డిపై క్రమశిక్షణచర్య తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందిన వివరాలను దృష్టిలో పరిశీలించిన పిదప ప్రభావ్రాయేయన్ను దృష్ట్యా శ్రీ రెడ్డిని సస్పెండు చేయాలని ప్రభుత్వం నిర్ణయించి ఆ మేరకు ఈనెల 10వతేదీన ఉత్తర్వులు జారీచేసింది.

బర్నాలాకు రాజీవ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

పంజాబ్ సరిహద్దులలో భద్రత లోపించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేసినా అందుకు ప్రతిగా తగు చర్యలు తీసుకోవడానికి కేంద్రం వెనుకాడదని శ్రీ రాజీవ్ గాంధి ప్రకటించాడు.

ఇటీవల 13 మంది ఉగ్రవాదులు కాల్చివేయబడిన సంఘటన గురించి దర్యాప్తుకు సంఘాన్ని నియమించాలన్న పంజాబ్ నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ సరిహద్దు రక్షణదళం, పంజాబ్ ప్రభుత్వాధికారుల పరిధి విషయంలో స్పష్టమయిన విభజన వుండాలని సూచించాడు.

సరిహద్దు దళంపై పంజాబ్‌కు అధికారం లేదు, రాజ్యసభ కేంద్రానికి కొన్ని అధికారాలు ప్రసాదించింది. కనుక వాటిని చెలాయించడానికి సంకోచించేది లేదు" అని వివరించాడు.

కేంద్ర మంత్రివర్గ విస్తరణ

కేంద్ర మంత్రి వర్గ విస్తరణ, మంత్రివర్గ శాఖల పునర్విభజన జరుగుతున్నట్లు శ్రీరాజీవ్‌గాంధిఒక గోష్ఠిలో సూచనగా తెలిపారు. పంపిణీ కావలసిన శాఖలు చాలా వున్నాయని, వాటి గురించి నిర్ణయం చేయగానే చెపుతామని అన్నాడు.

శాఖల పునర్విభజన, క్రొత్త వారికి మంత్రి పండలిలో స్థానం కల్పించడం గురించిన ఆలోచనలు పూర్తయాయని, చాలా కాలంగా ఎదుడు చూస్తున్న విస్తరణ యిక ఏ రోజు అయినా జరుగవచ్చని అభిజ్ఞ వర్గాల వారు చెప్పారు.

ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన తప్పదని వూహాగానం సాగుతున్నది. వివిధ మంత్రిత్వ శాఖల పని తీరును శ్రీ రాజీవ్‌గాంధి లోతుగా పరిశీలిస్తున్నారు.

ఈసారి పార్లమెంట్ శీతకాల సమావేశాలు మామూలుగా జరిగే దానికంటే కాస్తముందుగానే జరిగే అవకాశముందని భావిస్తున్నాడు. నవంబరు మధ్యలో ప్రారంభం కావాల్సిన ఈ సమావేశాలను అక్టోబర్ అఖరుకే ఆరంభించవచ్చని తెలుస్తున్నది. దీనికి పార్లమెంటు ఉభయ సభలు సమావేశం కావడానికి ముందే మంత్రవర్గ విస్తరణ జరగవచ్చునని తెలుస్తున్నది.

కొందరు మంత్రులు ప్రధానమైన మంత్రిత్వ శాఖలనుకూడా రెండేసివున్న నిర్వహిస్తున్నారు. క్యాబినెట్‌స్థాయి శాఖల్లో కూడా ఖాళీలున్నాయి. శ్రీ ఎస్. బి. చవాన్‌ను మహారాష్ట్రకు ముఖ్యమంత్రిగా పంపిన తర్వాత ఆ స్థానాన్ని ఇంతవరకు భర్తీచేయలేదు.

శ్రీ చంద్రశేఖర్‌సింగ్‌మరణానంతరం పెట్రోలియం శాఖను తాత్కాలికంగా పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్.డి. తివారీకి అప్పగించాడు. అలాగే విదేశాంమంత్రి శ్రీ శివశంకర్ అదనంగా మరో కీలకమైన వాణిజ్యశాఖను నిర్వహిస్తున్నారు.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ సీతారామ్ కేసరి రాజ్య సభకు తిరిగి ఎన్నికకావడానికి టిక్కెట్టు ఇవ్వనందు వల్ల ఆయనకు యిచ్చిన ప్రకటనలు చేశాడు.

కూడా ప్రత్యామ్నాయ వ్యక్తిని మరొకరిని వెతకాలి.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ ఇప్పుడు అదనంగా అహార పౌర సరఫరాలశాఖను కూడా మోస్తున్నాడు.

అంతరంగిక భద్రతా మంత్రి శ్రీ అరున్ నెహ్రూ అస్వస్థత కారణంగా శ్రీ బూటాసింగ్ అధ్యక్షంలోని దేశీయం శాఖలో కూడా కొన్ని మార్పులు చేయాల్సిన అవసరముంది, ఆంతరంగిక భద్రతావిభాగంలోని ముఖ్యమైన విభాగాలను నిర్వహించే వ్యవహారాల మంత్రి శ్రీ పి. చిదంబరంకు అప్పగించాడు.

శ్రీ రామ్‌స్వరూప్ గూఢచార శాఖకు సలహా దించిన ఎఫ్.బి.ఆర్.లో శ్రీ యు. లు కె.పి.సింగ్‌దేవ్ చంద్రూలాల్ చంద్రాకర్ పేర్లు కనిపించిన దరిమిలా పదవులనుండి వైతొలగిన వీరిద్దరినీ తిరిగి తీసుకునేదిలేదిది ఇంకా స్పష్టంగా తెలియడంలేదు. ఈ ఇద్దరు మంత్రులు పార్లమెంటులో సంతాటిక్కెట్టు ఇవ్వనందు వల్ల అయనకు

రైలు-బస్సుడీ: 28 మంది మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ఎగువ అస్సాంలో బతానగర్‌కు 30 కిలో మీటర్ల దూరంలో కావలాలేని ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద నేటి ఉదయం ఒక పాసింజర్ రైలు బస్సును గ్రుద్దివేసింది. ప్రమాదంలో బస్సు ప్రయాణీకులలో 28 మంది చనిపోగా మరో 60 మంది గాయపడ్డారని యిక్కడి రైల్వే లోడ్డుకు అందిన సమాచారాన్ని బట్టి తెలిసింది.

చనిపోయిన వారిలో 16 మంది అక్కడికక్కడే చనిపోయారు. (బతానగర్‌చెందిన వార్త ప్రకారం 20 మంది అక్కడికక్కడే మరణించారు. గాయపడిన వారిలో 10 మంది పరిస్థితి నిషమంగా వుంది.

ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా తుక్కుతుక్కు అయిపోయి 10మీటర్ల దూరానికివిసిరివేయబడినట్లు పడిపోయింది. రైలు ఇంజను, 4 బోగీలు పట్టాలు తప్పాయి. కొందరు రైలు ప్రయాణీకులు కూడా గాయపడ్డారు.

ప్రమాద సమాచారం అందిన వెంటనే గౌహతినుండి సీనియర్ రైల్వే అధికారులు పోలీసు అధికారులు వైద్యబృందాలతోను అస్సాం హోం మంత్రి శ్రీ భృగుకుమార్ పూకాన్ ప్రమాద స్థలానికి వెళ్ళారు.

కేంద్ర రవాణా మంత్రి శ్రీమతి మొహసీనా కిద్వాయ్, రైల్వేల సహాయ మంత్రి శ్రీ మాధవ రావు సింధియా ప్రమాదంపట్ల తమ ప్రగాఢ విచారాన్ని వెల్లడించారు. అస్సాం హోం మంత్రి ఈ ప్రమాదంలో చనిపోయిన వారి దగ్గరి బంధువులకు రు. 5 వేలు చొప్పున, గాయపడిన వారికి రు. 2 వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాడు. మృతుల కుటుంబాలకు తమ సంతాపాన్ని వెల్లడించారు.

పాసింజర్ రైలు సుర్రాంగ్ నెర్క్ నుండి రంగీయ జంక్షన్‌కు పోతూండగా పతాలీ పహార్ లెవెల్ క్రాసింగ్ దగ్గర 9 గంటలప్పుడు ఈ ప్రమాదం జరిగింది లెవెల్ క్రాసింగు వద్ద రెండు వేపుల స్పీడ్ బ్రేకర్లు వున్నాయని. రైలు వస్తూ కనిపించినప్పటికీ అది లెవెల్ క్రాసింగ్ దగ్గరికి రాకముందే రైలుమార్గం దాటాలని బస్సుడ్రయివరు ప్రయత్నించాడని తెలుస్తోంది. గాయపడిన వారిని లాలుక్ బిహారియా. గోహాపూర్. ఉత్తరలఖింపూర్ ఆస్పత్రులలో చేర్చారు.

హౌస్‌ఫుల్ క్రిక్కిరిసిన ప్రేక్షకులతో హౌస్‌ఫుల్
సూపర్ స్టార్ కృష్ణ నటించిన

ఉస్మానియా కాలేజీ కమిటి, కర్నూలు.

(Osmania College-Women's parallel sections. BA/B Sc/B.Com) Subject to final order of the Director of Higher Education and S.V. University, Tirupati.

తెలుగు-హిందీ, ఎలక్ట్రానిక్స్, మాథెమాటిక్స్, బోటనీ, మరియు ఎకనామిక్స్‌లో లెక్చరర్లుగా నియమింపబడుటకు అర్హతగల స్త్రీ అభ్యర్థుల నుండి (ఎం.ఏ) ఎం.ఎస్.సి. 55% మార్కులతోపాటు ఎం.ఫిల్/పి.హెచ్.డి) దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తులను రు. 50-00 లకు డిమాండు డ్రాఫ్టును "ఉస్మానియా కాలేజీ, కర్నూలు" పేర్న పంపి పొందవచ్చును. దరఖాస్తులు కరస్పాండెంట్ ఉస్మానియా కాలేజి, కర్నూలు వారికి 30 సెప్టెంబరు 1986న లేక అలోపు అందవలెను.

అధికారుల ఆమోదమునకు లోబడి బాలికలకు అడ్మిషన్లు

అడ్మిషన్ల నిమిత్తం బాలికలు ప్రిన్సిపాల్ వారికి 15 సెప్టెంబరు 86 లోగా దరఖాస్తులు పెట్టుకొనవలెను.

ఎం. మఫుల్ హక్ — సెక్రటరీ & కరస్పాండెంట్

ఎస్. మహమ్మద్ ఖాసిం — ప్రిన్సిపాల్

Phone : 512

దరఖాస్తులు కోరబడుచున్నవి

SSC/INTER విద్యార్థులకు ఉద్యోగ అవకాశములు

ఉచిత శిక్షణా కళాశాల

ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖవారి అగ్రికల్చర్ పరీక్షలకు తెలుగులో 3 నెలలు పోస్టులద్వారా ఉచిత శిక్షణ యివ్వబడుచున్నది. ఖాళీల సంఖ్య 400. SC-ST లకు 100. ఈ కోర్సుపాసై ప్రావీణ్యతపొందిన వారికి మాచే నెలకు రూ. 800/- జీవనముగల ఉద్యోగములు పొందగలరు. మెరిట్ స్కాలర్‌షిప్‌లు కలవు. స్త్రీలుకూడా అర్హులే.

విద్యార్హత :- 7వ తరగతినుండి 8,9,SSC/INTER/Degree మరియు ఏప్రియల్‌లో SSC/INTER పాస్ లేక ఫేలయినవారికి శిక్షణ ఎంతో ఉపయోగకరము. ప్రభుత్వపరీక్షలు రాష్ట్రంలోని 40 కేంద్రములలో నిర్వహింపబడును. మీసమీప కేంద్రములలో పరీక్షలు రాసుకోవచ్చును.

శిక్షణలో చేరిన అభ్యర్థులకు పాఠములు ఉచితముగా ప్రతివారము Postద్వారా పంపబడును. శిక్షణపొందగోరు అభ్యర్థులు అప్లికేషన్, వివరములకు 10 రోజులలోగా రూ. 5/-Mo ద్వారా పంపి పొందవచ్చును.

Note :- గతములో పాసైన 100 విద్యార్థులకు ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగములకు ఇంటర్వ్యూ లెటర్లు కంపెనీవారినుండి పంపబడినవి. మాకు ఎప్పటికు గ్రాంచీలు లేవు.

PRINCIPAL,
S.V.T.A.T. College,
(Govt Regd. & Recognised)
P.B.No. 30. CHILAKALURIPET-522616.

విబుధోద్యమంపై బెల్గ్రేడ్‌లో ఎగ్జిబిషన్

బెల్గ్రేడ్, సెప్టెంబర్ 11 :

విబుధోద్యమ రజతోత్సవాల పండర్భంగా ఇక్కడ సోమవారంనాడు ఒక ఎగ్జిబిషన్ ప్రారంభమయింది. ఈ ఉద్యమం కాలాకు మొట్టమొదటి అగ్రనాయక సమావేశం ఇక్కడే జరిగింది.

'విబుధోద్యమం — బెల్గ్రేడ్ నుండి హవానా వరకు' అనే పేరిట ఈ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేయబడింది. 1961లో విబుధోద్యమం ఏర్పాటయినప్పటి నుండి ఉద్యమం సాధించిన అభివృద్ధిని చిత్రీకరించే ఫోటోలు, పుస్తకాలు ఎగ్జిబిషన్‌లో ప్రదర్శింపబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు హైదరాబాదు

CRP. No. 635 of 1980
against
A. C. No. 525/77

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నియమింపబడిన భూసంస్కరణల అధికారి, నెల్లూరు —— వాది

మరియు

గిద్దలూరు పరోక్షమ్మ భర్త వేదుజయరామి రెడ్డి, చిల్లకూరు గ్రామం గూడూరు తాలూకా, నెల్లూరు జిల్లా.

నోటీసు

పై సదహరించిన CRP.635/80 లో ప్రతివాదియైన మీకుపై చిరునామాకు పోస్టుద్వారా కోర్టువారు నోటీసులు జారీచేయగా మీరు పూరులో లేనందున నోటీసులు కోర్టువారికి తిరిగి వచ్చినవి. అందువల్ల పత్రికాముఖముగా నోటీసు, జారీచేయ కోర్టువారు వుత్తర్వు వేసినందున మీకు యీ ప్రకటనయివ్వడమైనది.

ఈ నోటీసు ప్రకటించిన 30రోజులలోగా మీదుగాని, మీచే నియమింపబడిన వారుగాని స్వయముగా గాని లేదా మీచే నియమింపబడిన న్యాయవాది ద్వారాగాని పైసదహరించిన పిటిషనులో ఏమైన అభ్యంతరములున్న యెడల ఈ కోర్టులో తెలుపుకోగలరు. లేనిచో మీపరోక్షములో పైసదహరించిన పిటిషనుపై కోర్టువారు తీర్పు యివ్వగలరు.

వి. రామకృష్ణ,
ప్రభుత్వన్యాయవాది.

హైద్రాబాదు. తేది. 29-8-1986.

వాచ్‌మెన్‌నుకొట్టిన పోలీసు అధికారులపై చర్యకు ఎల్.ఐ.సి. ఉద్యోగుల డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్ 11 :

విధి నిర్వహణలోవున్నజీవితబీమా సంస్థ డివిజనల్ ఆఫీస్ వాచ్‌మన్ శ్రీ ఒమర్ అలీని నిష్కారణంగా, నిర్దాక్షిణ్యంగా కొట్టిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలని బీమా సంస్థ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుగుణాకరరావు ముఖ్యమంత్రికీ, పోలీసు కమిషనర్‌నూ డిమాండ్ చేశారు.

సోమవారం ఉదయం పనివాలయానికి ఎదురుగా వున్న తమ కార్యాలయం ఆవరణలో పనివాలయం ఉద్యోగులు సావుగంట సేపు సమావేశమై శాంతియుతంగా వెళ్ళి పోయారనీ మరికొంత మంది వుద్యోగులు ఆవరణ వెలుపల గల పేవ్‌మెంట్ మీద నిలబడి వుండగా పోలీసులు వచ్చి వారిని సరోవర్ హోటల్ వైపు తరిమారనీ ఆయన అన్నాడు.

లాఠీ లాడిస్తున్న పోలీసులు వెంటరాగా ఉద్యోగులు శాంతియుతంగా సరోవర్ వైపు నడిచారనీ, ఈ దశలో ఎల్. ఐ. సి. యాజమాన్యం ఆ దేశంపై ఎల్. ఐ. సి. గేటు మూస్తున్న వాచ్‌మన్ ఒమర్ అలీబేగ్‌ను ఒక ఇన్‌స్పెక్టర్ పోలీసులు తిరోగమించక తప్పలేదనీ ఆయన అన్నాడు.

డార్మిట్రీవికి పూసుకున్న ఇన్‌స్పెక్టర్ చేర్ల శ్రీ రమేష్‌రెడ్డి, శ్రీ రాజేంద్ర ప్రసాద్ అని తమకు తెలియ వచ్చిందని ఆయన అన్నాడు.

చెప్పినా వినిపించుకోని ఆ అధికారి నానాతిట్లూ తిడుతూ బేగ్‌ను కొట్టాడనీ, 20 డెబ్బలు తిన్న తరువాత ఎలాగో తప్పించుకొని బేగ్ ప్రధాన ద్వారం వద్దకు రాగా అక్కడి పరిస్థితి అధికారి వెన్నంటి వచ్చారని, అక్కడ ఎల్. ఐ. సి. సిబ్బంది అడ్డు పడటంతో పోలీసులు తిరోగమించక తప్పలేదనీ ఆయన అన్నాడు.

వరద బాధితులకు ఇళ్ళ నిర్మాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 11 :

వరద దెబ్బతిన్న జిల్లాలలో బాధితులకు యుద్ధ ప్రాతిపదికపై వేలాది ఇళ్ళను వెంటనే నిర్మించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీజి. రాజేశంగౌడ్ వెల్లడించారు.

అదిలాబాద్ జిల్లాలో 1500 కరీంనగర్ జిల్లాలోవెయ్యి, వరంగల్ జిల్లాలో 3 వేలు ఖమ్మంజిల్లాలో 5 వేలు కాళ్ళత నెమీ పర్శ నెంటఇళ్ళను నిర్మించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

పాలీన రు. 6 వేల లోపు ఆదాయం కలిగి, వరద ప్రాంతాలలో ఇళ్లుకోల్పోయిన వారికి ఈ ఇళ్లు నిర్మిస్తామనీ, సెమీ పెర్మనెంటు ఇంటికి అయ్యే రు. 4 వేలు సబ్సిడీగా ఇస్తామనీ కాళ్ళత గృహానికి అయ్యే రు. 8 వేలలో సగం రుణంగా మిగతా సగం సబ్సిడీగా ఇస్తామని మంత్రి వివరించారు.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వేలాది ఇళ్ళు ధ్వంసమయ్యాయనీ, అక్కడ డిమాండ్ ఎక్కువగా ఉన్నదనీ కనుక జిల్లా కలెక్టర్లను, ఐఆహీనవర్గాల గృహ నిర్మాణ సంస్థ జిలా మేనేజర్లను ప్రతిపాదనలు పంపమని కోరడం జరిగిందని ఆయన చెప్పాడు.

ఐలహీన వర్గాలకై ఈ సంవత్సరం రాష్ట్రంలో నిర్మించ నిర్ణయించిన 1 లక్ష 40 వేల గృహాలకు అదనంగా ఈ ఇళ్ళను నిర్మిస్తామని శ్రీ గౌడ్ వివరించాడు.

ఇటీవల వరదల వల్ల 8 జిల్లాలలో లక్షపైగా ఇళ్ళు ధ్వంసమైనప్పటికీ 50 వేల ఇళ్ళ నిర్మాణానికి గ్రామీణభూమి లేనివారికి ఉపాధి గ్యారంటీ పథకం క్రింద సబ్సిడీ ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతామని మంత్రి తెలిపాడు.

ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు వివాదంలో ఈ రోజు వరద బాధిత కార్యక్రమాల గూర్చి వివిధ జిల్లాల శాసన సభ్యులు, మంత్రుల సమీక్ష సమావేశంలో పై నిర్ణయాలు తీసుకొన్నట్లు మంత్రి తెలియజేశాడు.

గిరిజన ప్రాంతాలలో వరదల వల్ల ఇళ్ళుకోల్పోయినవారికి ఎత్తైయిన ప్రాంతాలలో ఇళ్ళను నిర్మించదలిచామనీ, వల్లపు ప్రాంతాలలోని అటవీ భూమిని రిజర్వు అడవిగా ఇచ్చి, ఎత్తైయిన ప్రాంతాలలోని అంటే విస్తీర్ణంగల భూమిని గిరిజన గ్రామాల కోసం తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతిని కోరతామని ఆయన తెలిపారు.

విలేఖరైనా సరే టిక్కెట్టు కొనాల్సిందే!

శ్రీనగర్, సెప్టెంబరు 11 :

మంగళవారం ఇక్కడ బారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన వన్‌డే ఇంటర్నేషనల్ క్రికెట్ మాచ్‌ని చూడటానికి వచ్చిన వారికి సరైన ఏర్పాట్లు జరుగలేదు. ముఖ్యంగా పత్రికా విలేఖరులు. అందరూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన విలేఖరులు నానా అగచాట్లు పడ్డారు.

ప్రవేశం ద్వారంవద్ద ఉన్న భద్రతా సిబ్బంది మొదట స్టేడియంలోకి పైవు రైటర్లను తీసుకుని వెళ్ళనివ్వలేదు. మాచ్‌ని చూడటానికి పాసులు ఉన్న విలేఖరులను కూడా మొదట లోపలికి వెళ్ళనివ్వలేదు.

విలేఖరులు ఎలాగైతేనేం లోపలికి వెళ్ళారు. కాని వారు కూర్చోవలసిన ప్రెస్ బాక్స్‌లో జనం క్రిక్కిరిసిపోయి ఉన్నారు. ఆఖరిలో జర్నలిజంతో సంబంధం ఉన్న వారు ఒక్క రూలేరు.

విలేఖరులు ఈ విషయాన్ని ప్రెస్ ఇన్‌ఫార్మేషన్ శ్రీ ఎం. ఎల్. రాజా దృష్టికి తేగా ఆయన మాట్లాడకుండా ఊరుకున్నారు.

ఎలాగోలా కంటూరువడి విలేకరులు ప్రెస్‌బాక్స్‌లోకి వెళ్ళి కూర్చున్నారు. అక్కడికో వారి కష్టాలు తీరిపోయాయనుకుంటే పొరపాటే. అక్కడ వారికి టీమాట అటుంచి మంచినీళ్ళు ఇచ్చేవాడు కూడా కనబడలేదు.

సాయంత్రం స్టేడియంలో కమ్యూనికేషన్ సౌకర్యాలు పరిచేయడం మానేశాయి. ఆ సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాటుకోసం విలేకరులుకంగారుగా అటు ఇటూ పరుగులు తీయడం కనిపించింది.

ఆట పూర్తయ్యాక ఉభయజట్ల కెప్టెన్‌లతోవిలేఖరులు మాట్లాడటం రివాజు కాదు. కాని ఈసారి విలేఖరులను వారి వద్దకు వెళ్ళనివ్వలేదు.

అన్నిటి కన్న విచిత్రం ఏమిటంటే మ్యూజ్ కళ్ళేడు క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నెహ్రూ ఒక జాతీయ ఆంగ్ల వార్త సంస్థ విలేఖరి టిక్కెట్టు కొనుక్కుని మాచ్ చూడమన్నారట!

డాక్టర్ శ్రీధర్‌రెడ్డికి ఆపరేషన్

హైదరాబాద్, సెప్టెంబర్ 11 :

అస్వస్థతకు గురైన తెలుగు దేశం నాయకుడు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి కోలుకుంటున్నారు. అస్వస్థత కారణంగా ఆయనకు చిన్న ఆపరేషన్ జరిగింది. నెల రోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు ఆయనకు సలహా ఇచ్చారు.

వరదబాధితులకు విరాళం

కదిరి, సెప్టెంబర్ 11 :

బాక్షిక్షేత్ర బ్రాహ్మణ అన్న పత్ర సంఘంవారు వరదబాధితుల సహాయార్థం హైదరాబాదు రెడ్‌క్రాస్ సొసైటీకి రు.516 డిడి పంపారు. సంఘం అధ్యక్షుడు శ్రీ మంగు శ్రీ రామారావు ఈ విషయం చెప్పారు. (కం)

భారత్‌లో దొరికిన పురాతన గ్లాసు నమూనాలపై రష్యాలో పరిశోధన

హైదరాబాదు, సెప్టెంబర్ 11:

భారతదేశంలో దొరికిన కొన్ని పురాతన గ్లాసు నమూనాలపై, ఉజ్బెక్ సైన్సు అకాడమీలోని రష్యా పురావస్తుశాస్త్రజ్ఞులు పరిశోధనలు చేస్తున్నారు. ఈ పురాతన గ్లాసు వస్తువులు 2,500 సంవత్సరాల క్రితం తయారైనవని అనుకొంటున్నారు వీటిపైన బ్రాహ్మీలిపిలో లిఖించి వరిశోధించి అవి ఏ ప్రాంతంలో నిర్మాణమైనవో కనుగొనే పరిశోధనలను కొనసాగిస్తున్నారు.

పంజాబ్‌లో ప్రముఖులకు ప్రత్యేక భద్రతాదళం

అమృతసర్, సెప్టెంబర్ 11 :

పంజాబ్‌లో ప్రముఖుల రక్షణకుగాను 2వేల మందితో "ప్రత్యేక భద్రతా దళాన్ని" ఏర్పాటు చేసేందుకు పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ప్రత్యేకదళాన్ని ఏర్పాటు చేసిన తరువాత ప్రస్తుతం ప్రముఖులకు రక్షణగా వున్న పోలీసులను ఆ విధులనుండి తప్పించి, శాంతి భద్రతల పరిరక్షణలో మామూలు విధులకు నియోగించడం జరుగుతుందని రాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి కెప్టన్ కన్వల్‌జిత్‌సింగ్ చెప్పాడు.

ప్రముఖుల భద్రతాదళానికి దాని విధి నిర్వహణలో ప్రత్యేక శిక్షణ యిస్తారని అయన విలేఖరులతో అన్నారు.

తమ తమ ప్రాంతాలలో బాలామందికి కల్పించిన భద్రతను తిరిగి పరిశీలించవలసిందిగా జిల్లా పోలీసు అధికారులను కోరామని, అవసరము లేదనుకున్నచోట్ల రక్షణగావున్న పోలీసునిబ్బందిని ఉపసంహరించుకునేందుకు కూడా వారికి అధికారము యిచ్చామని అయన చెప్పాడు.

ఈ చర్యలవల్ల పోలీసులు తమ మామూలు విధులను నిర్వహించడం వీలవుతుందని. పంజాబ్ సాయుధ పోలీసు దళాన్ని మరో రెండు బెటాలియన్లు పెంచి పటిష్టం చేస్తున్నామన్నారు.

వైరివర్గాల కొట్లాట: ఇద్దరి మృతి

మచిలీపట్నం, సెప్టెంబరు 11 :

ఈ సమీపంలో బెస్తలు నివసించే పొలాటి తిప్ప గ్రామంలో రెండువర్గాల మధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు వ్యక్తులు మరణించారని, మరో 1 మంది గాయపడ్డారని పోలీసులు చెప్పారు.

అవినీతి నిర్మూలనలో అకౌంట్స్ కమిటీల పాత్ర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

పార్లమెంటు, శాసనసభల పబ్లిక్ అకౌంట్స్ కమిటీలు నేరస్తులను పట్టుకోవడమే గాక, ఎలా అ నేరాలు చేయగలిగారు అనేది కూడా తెలుసుకుని లోపాలనుసరక్కదిద్దాలనిఅలా నేరాలు చేసే అవకాశాలు లభించకుండా చూడాలని ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధి కోరారు. ఈ కమిటీల చైర్మన్ల సమావేశం ప్రారంభిస్తూ యీ కమిటీలు నేరస్థులను గుర్తించడం మాత్రమే చేయగలుగుతున్నాయని అన్నారు.

ఇది మంచిదే కావచ్చు, కావితప్పులు ఎలా ఎక్కడ జరిగాయో చెప్పడం రాను రాను కష్టమైపోతున్నది. అసలు అలా పొరపాట్లు జరగకుండా కమిటీలు శ్రద్ధ వహించాలి. అవినీతి నిర్మూలనకు, ద్రవ్య దుర్వినియోగ నివారణకు శక్తి కొలది ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయంలో అకౌంట్స్ కమిటీల పాత్ర కీలకమయినది.

కేంద్రం కిందు కేటాయిస్తున్నది. రాష్ట్రాలదే వాటిని అమలు చేసే బాధ్యత కాని దాలా ప్రభుత్వాలు అంత పట్టుదల చూపడం లేదు. ప్రాజక్టులు గానివ్వండి, ప్రాదమిక హంగులు సమకూర్చే విషయం గానివ్వండి వారు శ్రద్ధచూపలేదు.

డాంలు, ఉక్కు కర్మాగారాలు వంటి భారీ ప్రాజక్టులకు ఉద్దేశించిన విధులను మళ్ళించడం భావ్యం కాదు. వి. ఎ. సి. యీ వ్యవహారాలు లోతుగా పరిశీలించాలి. తగు సూచనలు చేయాలి. కేంద్ర నిధులను పూర్తిగా అమలు చేసే ప్రయత్నం చేస్తుంది.

దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం అమలులో కనుపిస్తున్న లోపాలపై నిర్మాదులు వస్తున్నాయి. కనుక పరిపాలనా వ్యవస్థను క్రమ పద్ధతిలో పెట్టి సామర్థ్యం పెంచాలి.

అన్ని స్థాయిలలో పరిపాలన తీరు తెన్నులు మారాలి. ముఖ్యంగా ఇది జిల్లా స్థాయిలో జరగాలి. ప్రభుత్వం తమ అవసరాలను గమనిస్తోందన్న భావం సామాన్య ప్రజలలో కలగాలి. ప్రభుత్వం తమదేనని భావించుకునే పరిస్థితి ఏర్పడాలి. పొరపాట్లు దిద్దుకోవాలి. అప్పుడే మనం శీఘ్రగతిని ముందుకు సాగగలం.

బొంబాయి నుంచి అగ్రాకు రైలు పెడుతుండగా 8 కి. గ్రా. బంగారం మాయమయిన విచిత్రాన్ని కమిటీ చైర్మన్ శ్రీ అయ్యపురెడ్డి ప్రస్తావించారు. మరి యిందుకు బాధ్యులెవరో ఎందుకు గుర్తించలేకపోయారో తేలవలసివున్నది. ఇలాంటి సంఘటనలకు మూలం ఎక్కడో ఏమిటో కనుగొనాలి.

ప్రాజక్టుల ఖర్చు పెరిగిపోవడం జరుగుతూ వుంటుంది. రు. 10 కోట్లకు అంచనా వేస్తే ముగిసేనాటికి అది రు75 కోట్లు అవుతుంది. అలాగే వేయికోట్ల ఖర్చు నాలుగువేల కోట్లకు పెరుగుతున్నది. ఇంత పెద్ద మొత్తం ఖర్చు కావచ్చని తెలిస్తే పార్లమెంటు ఆమోదం యిస్తేదా అనేది ప్రశ్న ప్రాజక్టు నివేదికలు అచ్చి తంగా, నిర్దుష్టంగా తయారవాలి.

కేంద్రఆర్థికమంత్రి శ్రీ వి.పి.సింగ్. ఆడిటర్‌జనరల్ శ్రీ తతుర్వేది. పి.ఎ.సి. చైర్మన్ శ్రీ అయ్యపురెడ్డి. లోక్‌సభ సభాపతి శ్రీ జక్కర్ తదితరులు యీ సమావేశాలకు హాజరయారు.

కడప మునిసిపాలిటీ

షార్టు టెండరు నోటీసు

కడప పురపాలక సంఘము పరిహద్దులో గల క్రింది పనులు చేయుటకు పురపాలక సంఘంలో నమోదుకావడిన కాంట్రాక్టర్ల వద్దనుండి సీలువేసిన టెండర్లు లేదా 29-9-86 సాయంత్రము 4-00 గంటకు వరకు మునిసిపల్ కమీషనరు వారిచేగాని లేక వారిచే అధికారము పొందిన వారిచేగాని తీసుకొనబడి అదేదినము సాయంత్రము 4-30 గంటలకు హాజరుగా వుండిన లేక వారిచే అధికారము పొందిన వారి ఎదుట టెండర్లు తెరవబడును. టెండరు షెడ్యూళ్లు పొందగోరు వారు సదరు షెడ్యూళ్లు ఖరీదు మునిసిపల్ ట్రెజరీయందు తేది 27-9-86లోగా చెల్లించి చలానాలు జతపరిచి టెండర్లు వేయవలెను. చలానా జతపరచని టెండర్లు గమనింపబడవు. డిమాండు డ్రాఫ్టులు, NSC బాండ్సు చెక్కులు కాని స్వీకరింపబడవు.

ఇంగ్లీషు టెండరు నోటీసు జతపరచిన వరతుల మేరకు టెండర్లు వేయవలెను. నియమితకాలములో రాని టెండర్లు నిరాకరింపబడును. టెండరు డిపాజిట్టు చెల్లించి టెండర్లు వేయనియెడల సదరు డిపాజిట్టునుండి 1% మినహాయించి మిగతా మొత్తమును వాపసుచేయబడును. టెండర్లు స్వీకరించుటకుగాని లేదా నిరాకరించుటకుగాని కొన్నిటినారికిగాని లేదా కాంట్రాక్టు కమిటి వారికి అధికారము కలదు. మిగతా వివరములు ఇంజనీరింగ్ విభాగమునుండి ఆఫీసు పనివేళలయందు తెలిసికొనవచ్చును.

పనిపేరు	అంచనా మొత్తం
1) పురపాలక సంఘము హైస్కూళ్ళు మరియు ఎలిమెంటరి స్కూలు భవనములు కట్టుటకు మరియు రిపేరు చేయుటకు మరియు గాంధినగర్ హైస్కూలు మొదటి అంతస్తు భవనము కట్టుటకు	రు. 6.96 లక్షలు

(సం) సి.హెచ్. సత్యనారాయణసింగ్
మునిసిపల్ కమీషనరు కడప

బాలల "బాలరంజని" తప్పక చదవండి
మానవత్రిక

దక్షిణ మధ్య రైల్వే

నోటిఫికేషన్

రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల వేళలకు అనుగుణంగా ఉద్యోగులు మరియు యితర ప్రయాణీకులకు సౌకర్యంగావుండేందుకై నం. 325 హైదరాబాద్-మంగళిపాట్ పాసింజర్ రైలు వేళలు 16 సెప్టెంబర్ 1986 మంగళవారం నుండి యీ క్రింది విధంగా మార్చబడును.

		325
హైదరాబాద్	పోక	17-15
సికిందరాబాద్	రాక	17-45
	పోక	17-50
కాజీపేట	రాక	21-05
	పోక	21-10
వరంగల్	రాక	21-45

ప్రస్తుతపు టైమ్‌టేబుల్‌నందు ప్రకటించివున్న వేళలకంటె నం. 325 పాస్ట్ పాసింజర్ రైలు ప్రస్తుత వేళలకంటె 30 నిమిషాలు ముందుగా హైదరాబాద్‌నుండి బయలుదేరి, కాజీపేట జంక్షన్‌వరకు 25 నిమిషాలు ముందుగా వస్తుంది. వరంగల్‌వరకు 10 నిమిషాలు ముందుగా 21.45 గంటకు చేరును. పర్యవసానంగా ఎస్.ఎం. 3 సికిందరాబాద్-మౌలాలి షటిల్ సికిందరాబాద్ నుండి 17-55 గంటలకు బదులు 18-00 గంటలకు బయలుదేరి, మౌలాలికు 18-15 గంటలకు బదులు 18-20 గంటలకు చేరుతుంది.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

PUB 315/86-87

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

No. C/CIOI/F/Ice/Cream KZJ/86
తేది : 1-9-86

కాజీపేట రైల్వేస్టేషన్ వద్ద డిపార్టుమెంటల్ క్యాటరింగ్ యూనిట్ ద్వారా అమ్మకానికి పేరుపొందిన బ్రాండ్‌లకు చెందిన ఐస్‌క్రీమ్‌ను ఒక సంవత్సరం పాటు కమీషన్ పద్ధతిపైన సరఫరా చేయుటకు తయారుదారులనుండి సీలువేసిన టెండర్లు డివిజనల్ రైల్వే మేనేజర్ (కమర్షియల్), దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్ వారిచే కోరబడుచున్నవి.

ఒక సంవత్సరానికి కాంట్రాక్టు నిబంధన నుమాడ రూ. 75000/- డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాద్ వారికి చెల్లించి వలసిన దరావత్తు సొమ్ము రూ. 2000/-

1) టెండర్ ఫారములు జారీచేయుటకు ఆఖరు తేదీ 25 సెప్టెంబర్ 1986 గురువారం మ॥ 12 గం॥ వరకు
2) డివిజనల్ క్యాషియర్ (పే). దక్షిణ రైల్వే. సికిందరాబాద్ వారికి దరావత్తు సొమ్ము డిపాజిట్ చేయవలసిన ఆఖరు తేదీ: 25-9 86 మ॥ 1 గం॥ వరకు
3) టెండర్లు దాఖలు పర్చవలసిన ఆఖరు తేదీ: 26-9-86 నాడు మ॥ 1 గం॥
4) టెండరు తెరవబడు తేదీ మరియు సమయం: 26-9-86 నాడు మ॥ 3.30 గంటలకు

టెండరు ఫారములు (అదిలీచేయబడవు మరియు ఖరీదు తిరిగి యివ్వబడదు) ఒకటికి రూ. 10/-లను డివిజనల్ క్యాషియర్ (పే). దక్షిణ రైల్వే. సికిందరాబాద్ చెల్లించి డివిజనల్ కమర్షియల్ మేనేజరింటెండెంట్ (క్యాటరింగ్) దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్-500371 వారి కార్యాలయంనుండి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు పొందు నిమిత్తం డివిజనల్ క్యాషియర్ (పే). దక్షిణమధ్యరైల్వే సికిందరాబాద్ వారిచే జారీ చేయబడిన నగదు రసీదును దాఖలు పర్చవలెను. వివరమైన సమాచారం టెండరు ఫారంలో సరఫరా చేయబడే టెండరు డాక్యుమెంట్లలో చూడవచ్చును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (బిడి)
సికిందరాబాద్

PUB 308/86-87

Printed and Published for Nageswara Rao Estates Andhra Pattika Private Ltd., by S. Nageswara Rao at the Andhra Pattika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 213867.

ది డిస్ట్రిక్ట్ ఎస్.సి. సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

కరీంనగర్ (ఇంజనీరింగ్ వింగ్)

నోటీసు నం. DB/10/EE/86-87 తేది. 29-8-86

ఈ దిగువ పట్టికలో గల పనులను చేయుటకు రిజిస్టర్డు తరగతి-III మరియు అపై తరగతి కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత పారములో సీలువేసిన టెండర్లు డిస్ట్రిక్టు ఎస్.సి. సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (ఇంజనీరింగ్) వింగ్ కరీంనగర్ వారిచే పై కార్యాలయంలో 1-10-86 నాడు మ. 3గం.ల వరకు అందుకోబడి, అదేరోజు మ. 3-30గంటలకు హాజరైనటెండరుదారులు లేదా వారిఅధికార ప్రతినిధులసమక్షంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిస్ట్రిక్టు, ఎస్.సి.సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, వారిచే తెరువబడును. ప్రతి పనికి ఎదురుగా చూపిన టెండరు షెడ్యూలు ఖరీదునకు తలానును ధ్రాత మూలకమైన దరఖాస్తుతోపాటు వంపిన అనుభవ గల టెండరుదారులకు మాత్రము తేది. 29-9-86 నాడు సా. 5 గం.ల వరకు టెండరు షెడ్యూళ్లు జారీచేయబడును. టెండరు షెడ్యూళ్ల ఖరీదు ఎట్టి పరిస్థితులయందును తిరిగి యివ్వబడదు. రిజిస్ట్రేషన్ సొమ్ము లోపల గల టెండరు పెట్టుటకు అర్హులైన కాంట్రాక్టర్లకు టెండరు షెడ్యూళ్లు జారీ చేయబడును.

టెండరు షెడ్యూళ్ల పరఫరా నిమిత్తం దరఖాస్తులు అందుకోబడే ఆఖరు తేదీ 24-9-1986నాడు మ. 5 గం. టెండరునకు వంపించిన పనులను చేయుటకు తమకు గల అర్హత నిదర్శనం దరఖాస్తులకు జతపర్చి వంపని పక్షంలో టెండరు షెడ్యూళ్ళు జారీచేయబడవు. టెండర్లు అందుకోబడే తేదీ ఒక అసాధారణ సెలవు దినమైన పక్షంలో టెండర్లు మరుసటి పనిరోజున యది వరకే నిర్ణయించబడిన అదే సమయంలో అందుకొని, తెరువబడును. నిర్ణీత సమయం ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితులయందును టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడవు. ఏ కారణం తెలియజేయనవసరం లేకుండా ఏదైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించే అధికారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వారు అధికారం రిజర్వు చేసికొనివున్నారు.

రేట్లన్నింటిని, అక్షరాలలోను, అంకెలలోను, రూపాయలు మరియు పైసలలోవు కూడా కోట్ చేయవలెను. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు టెండరునకు తప్పనిసరిగా జతపర్చవలెను. ప్రతి టెండరుతోపాటు ప్రతి పనికి ఎదురుగా చూపిన దరావత్తు సొమ్ము క్రింద యీ క్రింద యివ్వబడిన హెడ్ ఆఫ్ అక్కౌంటునకు జిల్లా షెడ్యూల్డు కాస్టు సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ యొక్క ఇంజనీరింగ్ పనులకు జమచేసిన డిమాండ్ డ్రాఫ్టు లేదా చలానును జతపర్చవలెను.

Head of Account :- EMD & Cash of tender schedules to be paid in SB A/c No. 371 of the K. D. C. C. Ltd., Town Branch. Karimnagar and the voucher enclosed.

Head of account for sales tax. Major Head : 040 Sales tax
C1 Receipts.
Minor Head : Under state Sales tax
Act 04 other receipts.

ప్రతి టెండరుదారుడు తమ దరఖాస్తునందు సరియైన తపాలా చిరునామాను తెలుపవలెను. లేని పక్షంలో సమాచారం అందకపోయినందుకు యీ శాఖ బాధ్యత వహించదు. టెండర్లను ఆహ్వానించే అధికారి పేర్ని కాల్ డిపాజిట్లు లేదా బ్యాంకు డ్రాఫ్టులు జతపర్చవలెను. దరావత్తు సొమ్ము డిపాజిట్‌నకు మాత్రం చలానాలు అంగీకరింపబడును.

డిస్ట్రిక్టు షెడ్యూల్డు కాస్ట్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఇంజనీరింగ్ వింగ్. కరీంనగర్‌నకు చెందిన వారు కాకుండా యితర కాంట్రాక్టర్ల దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు జతపర్చవలెను. లేని పక్షంలో టెండరు షెడ్యూల్డు ఎట్టి పరిస్థితులయందును యివ్వబడవు.

అనుబంధం-I

| క్రమ సంఖ్య | పని పేరు | అంచనా ఖరీదు | టెండ

పోలీసారా గురుపూజోత్సవాల వేడుకలు

గుత్తి, సెప్టెంబర్ 11 :

డా॥సర్వేపల్లి రాధాకృష్ణ జయంతోత్సవాలతో పాటు గుత్తి సమితిలో పెక్కుచోట్ల గురు పూజోత్సవాలు వైభవంగా జరిగాయి. గుత్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన గురు పూజోత్సవ సభకు శ్రీమతి డా॥ ఎ. శకుంతలమ్మ అధ్యక్షత వహించారు. లెక్చరర్లు తరువున [illegible] శ్రీ గొల్లపిన్ని శేషాచలం, ఎ. జయదేవ్, ఆర్. విశ్వనాథ్, వి. జయరామరెడ్డి ముద్దు వీరప్ప, సి. ఖాసిం సాబ్, డి. సి. [illegible]య్యలు విద్యార్థినుల పక్షాన వి.ఆర్. [illegible], సి. సుధారాణి ప్రసంగించారు. నేట్ అవార్డ్ గ్రహీత శ్రీ బి. వెంకటరెడ్డిని నేషనల్ అవార్డ్ గ్రహీత శ్రీ బత్తుల వేంకటరామి రెడ్డికి కాలువలు తప్పి సన్మానించారు. సన్మానితులు తమ కృతజ్ఞతలు తెలియ చేశారు. విద్యార్థినుల చైర్మన్ కుమారి, డి. పద్మావతి: స్వాగతం పలుకగా కార్యదర్శిని కుమారి, వి. నీలాలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక టి.ఎ. సెంటర్ వారి గురు పూజోత్సవ సభకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సీనయ్య అధ్యక్షత వహించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ బి. వెంకటరెడ్డి ఆంధ్రోపన్యాసకులు శ్రీ జి. శేషావలి, పాఠశాల పర్యవేక్షణాధికారి శ్రీ బి.వి. తలపతి ఉపాధ్యాయులు తరువున సర్వశ్రీ కేవరి శ్రీరాములు, కె. రంగారెడ్డి జ్యోతి అహల్య ప్రసంగించారు. టి. ఎ. సెంటర్ సెక్రటరి శ్రీ జీవరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామంలో టి.ఎ. సెంటర్ తరువున జరిగిన గురు పూజోత్సవ సభకు సమితి అభివృద్ధి అధికారి శ్రీ యం.వి. నరసింహం అధ్యక్షత వహించగా విద్యా విస్తరణాధికారి శ్రీ షేక్ దరియా హుసేన్, లాల్ అహ్మద్ ప్రసంగించారు. సెంటర్ సెక్రటరీ శ్రీ రామాంజనేయులు వందన సమర్పణ చేశారు. పామిడి పట్టణంలో జరిగిన గురు పూజోత్సవ సభకు స్థానిక టి.డి.వి. [illegible] కె.సి. శ్రీరంగయ్య శెట్టి షేక్ దరియా హుసేన్, లక్ష్మీరెడ్డి నరసింహులు. అనుమప్ప ప్రసంగించారు. టి. ఈశ్వరయ్య వంద సమర్పణ చేశారు.

ఉపాధ్యాయుల నిరసన

ఏలూరు, గుర్రంపాడు, గుత్తి, కంద్లపల్లె, బేతంపల్లె గ్రామాలలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రభుత్వం తమ పట్ల ప్రదర్శిస్తున్న పక్షపాత ధోరణికి నిరసనగా సెప్టెంబర్ 5వ తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయ దినోత్సవాలలో పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల యాజమాన్యంలోని పాఠశాలలకు వర్తింపజేసే జీవోలు తమకు వర్తింపజేయనందుకు తమ నిరసనను ఈ విధంగా ప్రదర్శిస్తున్నామని వారు పేర్కొన్నారు. 1962లో ప్రభుత్వం మంజూరు చేసిన శ్రీగూపింగ్ స్కేళ్ళు అరియర్స్, డి.ఎ. హెచింపు బకాయిలు ఇంత వరకు తమకు చెల్లింపబడలేదని, ఒక్కొక్కరికి వేల రూపాయలు ప్రభుత్వం బకాయిపడిందని వారు అన్నారు. గత మార్చిలోపలే ఈ మొత్తం చెల్లించవలసి వుండగా సకాలంలో జిల్లా విద్యాశాఖాధి కార్యాలయానికి బడ్జెట్ పంపనందున, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంవల్ల తమకు అన్యాయం జరిగిందన్నారు. విషయమై తాము ఆందోళన చేపట్టబట్టగా విద్యాశాఖ డైరెక్టరేట్ నుంచి ప్రత్యేక వ్యక్తిని పంపి తమ అరియర్స్ వివరాలు సేకరించుకొని వెళ్ళారని, ఇంతవరకు అతీగతీలేదని వారు తెలిపారు.

సప్లిమెంటరీ బడ్జెట్ విడుదలయినా తమ బకాయిలు రానందుకు విచారం ప్రకటించారు.

1982 నుండి తమకు రావలసిన అన్ని బకాయిలను చెల్లించే ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల ఉద్యోగుల కొత్త జీవో తమ కొత్త జీవో కాకుండే అన్ని పాత కాలం ఉపాధ్యాయులందరికీ ఒకే జీవో వర్తింప జేయాలని వారు కోరుతున్నారు. (కం)

బ్రిటన్ నిర్ణయంపై కార్మిక కాంగ్రెసు నిశిత విమర్శ

లండన్, సెప్టెంబర్ 11:

ఐదుదేశాలనుంచి బ్రిటన్ సందర్శించవచ్చేవారికి విసాబిలింపన వర్తింపజేయాలన్న బ్రిటన్ నిర్ణయాన్ని కార్మికయూనియన్ కాంగ్రెసు విమర్శించింది. భారత్, నైజీరియా, మనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, లక్షయీ విజ్ఞంధన వర్తిస్తున్నది. ఏటా 5 లక్షల మంది యీ ఐదు దేశాల నుంచి వస్తూ వుంటారు.

ఈ నిర్ణయం విదేశాలలో బ్రిటన్ ప్రతిష్ఠను దెబ్బ తీస్తుందని యీ కాంగ్రెసు హెచ్చరించింది. పైగా బ్రిటన్‌లో జాతి సంబంధాలకు హాని కలుగ వచ్చని సూచించింది.

న్యూయార్కు కోర్టులో భారత్ క్రాస్ అప్పీలు

న్యూయార్క్, సెప్టెంబర్ 11 :

భారత్‌కు భోపాల్ విషవాయు దుర్ఘటన బాధితులు కేసులను బదిలీకి ఇచ్చిన న్యాయమూర్తులు విధించిన తరతులలో ఒక దానికి వ్యతిరేకంగా యూనియన్ కార్బైడ్ దాఖలు చేసుకున్న అప్పీలుకు జవాబుగా భారత ప్రభుత్వం న్యూయార్క్ కోర్టులో క్రాస్ అప్పీలుకు దాఖలు చేసుకున్నది.

అమెరికా చట్టం క్రింద విచారణ జరిగడానికి ముందే దర్యాప్తు జరిపే హక్కులను భారత ప్రభుత్వానికి ఇవ్వాలని న్యూయార్క్ ఫెడరల్ కోర్టు జడ్జి శ్రీ జాన్‌కీనన్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంపై యూనియన్ కార్బైడ్ అప్పీలు చేసుకున్నది. అయితే భారత్‌కు కేసులను బదిలీచేస్తూ న్యాయమూర్తి జారీచేసిన ఉత్తర్వును కంపెనీ ఆమోదించింది.

న్యాయమూర్తి నిర్ణయం పూర్తిగా ఆమోదించాలని భారత ప్రభుత్వం భావిస్తున్నందున క్రాస్ అప్పీలు దాఖలు చేసిందని ఈ కేసులో భారత ప్రభుత్వం తరపు అటార్నీ మిస్ రాబర్టా వాల్‌బర్న్ తెల్పారు.

యూనియన్ కార్బైడ్ న్యాయమూర్తి తీర్పును పూర్తిగా ఆమోదించాలని, తీర్పులో తనకు వచ్చిన భాగం ఆమోదించి నచ్చిన భాగాన్ని వ్యతిరేకించడానికి వీల్లేదని ఇక్కడ యీ కేసు వ్యవహారాలు చూస్తున్న భారతీయ అధికారి ఒకరు తెల్పారు.

ఇదిలా ఉండగా భోపాల్ విషవాయు బాధితుల తరపున వాదిస్తున్నామని నెబుతున్న కొందరు ప్రయివేటు న్యాయవాదులు ఇక్కడ అప్పీళ్ళు కోర్టులో అప్పీళ్ళు దాఖలు చేశారు. నవంబరులో ఈ అప్పీళ్ళ విచారణ జరుగుతుందనుకుంటున్నారు.

భోపాల్ కోర్టులో తనపై భారత ప్రభుత్వం చేసిన దావా కాపీలు తమకు అందాయని యూనియన్ కార్బైడ్ తెలిపింది. తాము వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, జవాబు ఇవ్వడానికి తమకు నెలరోజుల గడువు ఉన్నదని కంపెనీ ప్రతినిధి ఒకరు తెల్పారు.

కోర్టు ప్రమేయం లేకుండా పరిష్కారాన్ని కుదుర్చుకునేందుకు చర్చలకోరకు యూనియన్ కార్బైడ్ చైర్మన్ శ్రీ వారన్ అండర్‌సన్ భారతీయ అధికారులను కలుసుకునేనిమిత్తం లండన్ వెళ్ళారనడం విశేషమైనది. ఈ ప్రతినిధి ఖండించాడు. వారాంతంలో శ్రీ అండర్‌సన్ లండన్ వెళ్లిన మాట నిజమేకాని భారతీయ అధికారులను కలుసుకోవడానికి కాదని ఆయన చెప్పాడు.

అకోబరులో రాజీవ్ తాయ్‌లాండ్ పర్యటన

బాంగ్‌కాక్, సెప్టెంబర్ 11:

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అక్టోబరులో తాయ్‌లాండ్‌ను సందర్శించ నున్నారని తాయ్ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెల్పాడు.

శ్రీ గాంధి తాయ్‌లాండ్ రాజు భూమిపాల్ అదుల్యదేజ్‌ను కలుసుకుంటారని, ప్రధానిశ్రీ ప్రేంతిలకులనోదంతో సమావేశమౌతారని ఆయన చెప్పారు.

శ్రీ రాజీవ్ పర్యటనకు అచ్చితమైన తేదీ ఇంకా నిర్ణయం కాలేదని విదేశాంగ మంత్రిత్వశాఖ తెల్పింది.

FARM MACHINERY UTILISATION TRAINING COURSE

ADMISSION NOTICE

Three Months Training course on Tractors, Engines, Electric Motors, Pumps, Plant Protection Equipment, Threshers etc. will commence from 1st December, 1986.

STIPEND: A Monthly Stipend of Rs. 120/- is Admissible to the selected candidates except employed personnel.

ELIGIBILTY: Progressive farmers desirous of taking to mechanised farming, tractor and agricultural machinery owners, ex-defence service personnel and nominees of Central/State Government Department, Private Institutions using farm machinery are eligible for admission. Candidates should be able to read, write either in Hindi or in ENGLISH and are between 18 to 40 years of age.

HOW TO APPLY: The application forms and prospectus for admission can be had from the Directors of the following Institutions (where interested for taking Training) on payment of Rs.2.50 by Money Order or in person. The last date for receipt of Money Order is 22.9.1986. Crossed Postal Order of Ordinary Postal Order will not be accepted.

(1) DIRECTOR, GOVERNMENT OF INDIA CENTRAL FARM MACHINERY TRAINING & TESTING INSTITUTE, TRACTOR NAGAR P.O. BUDNI(M.P.)—466 445. (2) DIRECTOR, GOVERNMENT OF INDIA NORTHERN REGION FARM MACHINERY TRAINING & TESTING INSTITUTE, HISSAR (HARYANA). (3) DIRECTOR, GOVERNMENT OF INDIA SOUTHERN REGION FARM MACHINERY TRAINING & TESTING INSTITUTE, GARLADINNE, ANANTAPUR (A.P.)

The duly filled in application forms should reach the Director of concerned Training Institutes latest by 15.10.1986.

Sale of forms and Prospectus at the Institute shall remain open during working days till 15.10.1986.

davp 86/217

మహాదేవ్‌పూర్ సమితిలో జలవనరులన్నీ ధ్వంసం

కరీంనగర్, సెప్టెంబర్ 11 :

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహాదేవపూర్‌లోని అన్ని చెరువులు, కుంటలు, తెగిపోయాయి. ఈ కారణంగా ఈ ఏడాది కూడా పంటలు పండే అవకాశం చేజారి పడడుకు రైతులు దిగులు చెందుతున్నారు.

మహాదేవ్‌పూర్ సమితిలో కుమారుడు తొమ్మిది వేల ఎకరాలలో పంటలు నాశనమైనట్టు అంచనా. అనేక చెరువులు, కుంటలు పూర్తిగా కొట్టుకుపోగా, కొన్నిటికి గండు పడ్డాయి. దుద్దారం, కొండపేట చెరువులకు లొగ్గులవాగు ప్రాణాధారం నుంచి నీరు తరలిస్తే ఈ రెండు గ్రామాల్లో ఐదేసి వందల ఎకరాల్లో పంట దక్కుతుంది. మహాదేవపూర్ ప్రాంతంలో పర్యటించిన జిల్లా మంత్రి శ్రీ కాజేశంగౌడ్‌కు ఈ రెండు గ్రామాల రైతులతో మేరకు విజ్ఞప్తి చేశారు.

మహాదేవ్‌పూర్ ప్రాంతంలో కొన్ని గ్రామాలు అతివృష్టికి, మరోకొన్ని అనావృష్టికి గురయ్యాయి. మొత్తంమీద సమితి ప్రాంతం అంతటా చేలు ఎండిపోతున్నాయి.

ఆర్. ఎస్. ఎస్. సేవలు

ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు తాము పేకరించిన 700 జతల పాతదుస్తులను పదిక్వింటాళ్ల నియ్యాన్ని వరదబాధితులకు పంచారు. నగదుగా నాలుగు వేల రూపాయలు అందజేశారు. వరద బాధితులకు అందజేయాల్సిందిగా కోరుతూ వాణీకేతన్ పాఠశాల విద్యార్థులు రు. 9,0 వరద భయంలేని సురక్షిత ప్రదేశాలలో యిండ్ల స్థలాలను గుర్తించాలని అధికారులను కోరారు. (కం)

400 ఆర్.ఎస్.ఎస్.కు సమర్పించాడు.

వరద ప్రాంతాలను సందర్శించిన మంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు పైర్లు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం విత్తనాలు పరపరా చేస్తుందని చెప్పారు. వ్యవసాయ భూములలో ఏమేరకు యిసుక మేటలు వేశాయో అరాతీయాలని అధికారులకు సూచించాడు. సూరారం నుంచి పరిమెలకు గ్రామీణ ఉపాధి పథకం కింద రోడ్డు వేయాలని పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించాడు.

పది గ్రామాలు ప్రజలకు వెయ్యి టక్కా యిండ్లు కట్టించాల్సిన అవసరం వుందని మంత్రి అభిప్రాయపడ్డారు వరద భయంలేని సురక్షిత ప్రదేశాలలో యిండ్ల స్థలాలను గుర్తించాలని అధికారులను కోరారు. (కం)

పదవులన్నీ తె. దే. వారికేనా ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబర్ 11 :

శ్రీ ఎన్. టి. రామారావు అధికారంలోకి వచ్చినది లగాయితు రాష్ట్రంలోని అన్ని సంస్థలలో తెలుగు దేశం పార్టీ వారిని అధ్యక్షులుగానో, చైర్మన్‌లుగానో నియమించి తన అధికారం క్రిందికి రాష్ట్రంలోని అన్ని సంస్థల్ని చేర్చే ప్రయత్నం చేస్తున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. తలపతిరావు నేడు విశాఖపట్నంలో విమర్శించారు.

ఈ అధికార కేంద్రీకరణ కారణంగా మండలంలో జిల్లా పరిషత్‌లు, పంచాయతీ సమితులు, పురపాలక సంఘాలు సహకార సంఘాలు యూనివర్సిటీ సెనేట్‌లు, సిండికేట్‌లు, గ్రంథాలయ సంస్థలు, దేవస్థానాల ట్రస్ట్ బోర్డులు మరికొన్ని ప్రభుత్వ సంస్థలు రద్దుచేసి టి.డి.పి. వారిని వాటికి నామినేట్ చేయడం జరుగుతోంది అని శ్రీ తలపతిరావు విమర్శించారు. వీటితోబాటు ప్రభుత్వ రంగ సంస్థలకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కి కూడా తనవారిని నామినేట్ చేయడం జరుగుతోంది అని ఆయన అన్నారు.

హైకోర్టు ఆదేశాల ప్రకారం విజయవాడ కార్పొరేషన్‌కి ఎన్నికలు జరిపినప్పుడే విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌కి కూడా ఎన్నికలు జరపడం విజ్ఞతతో కూడిన విషయంగా శ్రీ రామారావు భావించాలని శ్రీ తలపతిరావు అన్నారు.

విపరీతంగా పెంచివేసిన రిజర్వేషన్‌లు చెల్లవంటూ హైకోర్టు తీర్పు వార్త తెలియగానే ఇక్కడి "ఓపెన్ కాంపిటిషన్ స్టూడెంట్సు అర్గనైజేషన్" విద్యార్థులు ఆనందోత్సాహంతో విజయోత్సవం చేసుకున్నారు.

ఎన్.టి.రామారావు రాజీనామా కుతీమాండ్

అనంతపురం, సెప్టెంబర్ 11

రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు పెంచిన రిజర్వేషన్లు చెల్లవనే హైకోర్టు తీర్పు ద్వారా శ్రీ రామారావు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని జిల్లా పదవంపూర్ణత సమితి, దాని అనుబంధ సంస్థ అయిన తల్లిదండ్రుల, సానుభూతిపరుల సంఘం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలో కోరారు. ముఖ్యమంత్రి సమక్షంలోనే సదితాలయంలో పోలీసులు ఆడ, మగ విద్యార్థులు, ఉద్యోగులను లాఠీలతో చితకబాదడమే కాకుండా వారిని అవమానించిన ముఖ్యమంత్రి సానుభూతి తెలుపనందుకు విచారం ప్రకటించారు.

తాము ఆమోదించిన తీర్మానం ప్రతులను రాష్ట్రపతికి, ప్రధానికి, రాష్ట్ర గవర్నరుకు, ప్రధాన కార్యదర్శికి, మరికొందరికి పంపారు.

హైకోర్టుకు అభినందన

తరికెంద్రుల సంఘం ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తీర్పునిచ్చినహైకోర్టు తర్కనవాన్ని అభినందించాడు. పదవంపూర్ణత సమితి కార్యకర్తల దీక్షను ప్రస్తుతించాడు. శ్రీయుతులు శ్రీ రామ రెడ్డి, న్యాయవాది కె. నాగరాజారావు. వి. అదినారాయణ శెట్టి, రిటైర్డు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలరు శ్రీ శంకర రెడ్డి రిజర్వేషన్ల వ్యవహారంలో ముఖ్యమంత్రి చేసిన అన్యాయం గురించి వివరించారు. శ్రీ జి. ఎ. శంకర రెడ్డి అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల్ని శిక్షించాలి

పదివాలయంలో ముఖ్యమంత్రి బాంబర్‌ను దుట్టుముట్టి సామగ్రిని ధ్వంసం చేసిన ఉద్యోగుల పూతుకాన్ని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని రాష్ట్ర తెలుగు విద్యార్థి కార్యదర్శి శ్రీ వై. సుబ్రమణ్యం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దౌర్జన్యానికి పాల్పడిన వారిని ఉద్యోగాల నుంచి తొలగించి తక్షణం శిక్షించాలని కోరారు. (వి)

వివాహాలు

అశ్వారావుపేట తెలుగుగంగ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీసంకారపులక్ష్మయ్య కుమారుడు శ్రీవివాసన్‌కు, ప్రొద్దుటూరు వాస్తవ్యుడు కొయ్యగూర ఎదుల కొండయ్య కుమార్తె శ్రీలక్ష్మికి ప్రొద్దుటూరులో వివాహం జరిగింది.

శ్రీ కె.పి.కృష్ణమాచార్య కుమారుడు రమేశ్‌కు, పద్మతోను, జ్యేష్ఠమాచార్య కుమార్తె లక్ష్మికి, మురళీతోను అహోబిలం దేవస్థానంలో వివాహాలు జరిగాయి.

శ్రీ మేడా వీరభద్రయ్య కుమార్తె ప్రభావతమ్మకు, సంద్యాల వాస్తవ్యులు వెర్లి బాలరంగయ్య కుమారుడు రంగానుబ్బారావుకు ఆళ్ళగడ్డలో వివాహం జరిగింది. శ్రీమేడా వీరభద్రయ్య కుమారుడు సుబ్రహ్మణ్యంకు, కలుగొట్ల వాస్తవ్యులు నూకల లక్ష్మయ్య కుమార్తె కృష్ణకుమారికి వివాహం జరిగింది.

ఆళ్ళగడ్డ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ గాదిరాజు లక్ష్మణరాజు కుమారుడు రవీంద్ర నాదరాజుకు, ప్రొద్దుటూరు వాస్తవ్యుడు శ్రీపశుపతి శారదామూర్తి రాజు కుమార్తె విమలమ్మకు వివాహం జరిగింది.

పారిశుద్ధ్య పనివారి సమ్మె

రాజంపేట, సెప్టెంబర్ 11:

రాజంపేట పంచాయతీలోని పారిశుద్ధ్య పనివారు సమ్మెచేయడంవల్ల పట్టణంలో అపరిశుభ్ర వాతావరణం ఏర్పడింది. ఇంటి అద్దె అలవెన్సు క్రింద రు. 20 యివ్వాలని వారు కోరుతున్నారు. సమ్మె విరమణకు తర్కలు తీసుకోగలమని కార్యనిర్వహణాధికారి శ్రీ రామ తులశయ్య చెప్పారు. (కం)

సాంకేతిక పరీక్షలకు ఫీజు గడువు పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 11

నవంబరు, డిసెంబర్ నెలలో జరిగే డైప్లమా రెగ్యులర్, పార్టుటైం మొదలైన సాంకేతిక పరీక్షలకు అనుబంధసుముు లేటుండా దరఖాస్తులు పంపే చివరి తేదీని పొడిగించారని శ్రీ లాల్ అధ్యక్షులకు మాత్రం పొడిగించారు.

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణం, వరంగల్లు, ఆదిలాబాద్ జిల్లాల అభ్యర్థులు తమదరఖాస్తులను సెప్టెంబరు 80వ తేదీలోగా అందచేయాలి. ఎట్టి పరిస్థితులోను యీ జిల్లాల అభ్యర్థుల నుండి గడువు తేదీ తరువాత దరఖాస్తులు స్వీకరించరని రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా బోర్డు చైర్మన్ డా॥ ఎం.జి.జి. నాయుడు ప్రకటించారు.

ప్రొద్దుటూరు-మంత్రాలయము బస్సు తిరిగి ప్రవేశపెట్టాలి

డోన్, సెప్టెంబరు 11 :

డోన్‌పట్టణంమీదుగాపోయే ప్రొద్దుటూరు-మంత్రాలయం బస్సును రద్దుచేయడంవల్ల ప్రయాణీకులు తీవ్ర యిబ్బందులకు గురవుతున్నారు. ఈ బస్సు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కోయిలకుంట్ల, బనగానపల్లి, బేతంచెర్ల, డోన్, వెల్దుర్తి, ఎమ్మిగనూరు మీదుగా మంత్రాలయం వరకు నడవటం వల్ల ప్రయాణీకులకి సౌకర్యంగా ఉండేది. బస్ రద్దు వల్ల డోన్ నుండి ప్రొద్దుటూరు వెళ్ళాలంటే గుత్తి పట్టణానికి బస్‌లో వెళ్లి తిరిగి అక్కడ నుండి రైలో ప్రయాణించాల్సి వస్తున్నందున దాదాపు ఎరుగంటల సమయం, పద్నాలుగు రూపాయల చార్జి వృథా అవుతోంది. ఈ రూట్లో బస్ నడపటంవల్ల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ప్రతిరోజు దాదా రెండున్నర వేల రూపాయల ఆదాయం వచ్చేది. ప్రయాణీకులకు సౌకర్యకరగా, ఆర్.టి.సికి లాభకరంగా ఉండే ప్రొద్దుటూరు, మంత్రాలయం బస్‌ను తిరిగి ప్రారంభించాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

కల్తీకి శిక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 11

అనంతపురం జిల్లా గుంతకల్‌కు చెందిన కిరాణా వ్యాపారులు అహ్వా సత్యనారాయణ శెట్టి, భాస్కరశెట్టి లక్ష్మీనారాయణ శెట్టిలకు కల్తీనేరానికిగాను తలా వెయ్యి రూపాయల జరిమానా, ఒక్కొక్కరికి ఆరునెలలు జైలుశిక్ష విధించారు.

కల్తీ కాఫీపొడి అమ్మినందుకుగాను ఈ నిందితులను గుత్తి జూడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు విధించారని ఆహార కల్తీ నిరోధకశాఖ డైరెక్టరు తెలిపారు.

ఆత్మకూరు బంద్

ఆత్మకూరు, సెప్టెంబరు 11 :

పనసంగ్రామ పరిషత్తు పిలుపు మేరకు కర్నూలు జిల్లా ఆత్మకూరు పట్టణంలో 9వ తేదీన బంద్ జరిగింది. ఆర్టీసీ బస్సులన్నీ నడవలేదు. జూనియర్ కాలేజిని, హైస్కూలును మూసి వేశారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. (కం)

ఒక్క జిల్లాలో 400 మంది హత్య

క్రిష్ణగర్, సెప్టెంబర్ 11 :

ఇటీవలి అల్లర్లలో పంజాబ్‌లో 246 మంది అస్సాంలో 322 మంది తమ ప్రాణాలు కోల్పోగా, పశ్చిమ బెంగాల్‌లని ఒక్క నాదియా జిల్లాలోనేఅదే కాలంలో 400 మందిహత్యగావింపబడారని పశ్చిమ బెంగాల్ సి. సి. పి. (ఐ) అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షి అన్నారు.

కలెక్టరు కార్యాలయం ముందు జరిగిన విస్తృత సమావేశంలో మాట్లాడుతూ వాదియాను కల్లోలిత జిల్లాగా ప్రకటించాలని ఆయన కోరారు. ఈ జిల్లాలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 సార్లు బెంగాల్ బంద్‌లను నిర్వహించిందని. అయితే వాదియా హత్యల సందర్భంగా ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదని ఆరోపించారు.

శ్రీలంక సేనల కాల్పులు : ఆరుగురు తమిళుల మృతి

మద్రాసు, సెప్టెంబరు 11 :

శ్రీలంక ఉత్తర ప్రాంతంలో జాఫ్నా కోట వైదిక శిబిరంనుండి భద్రతాదళాలు జరిపిన కాల్పులలో కనీసం ఆరుగురు తమిళులు మరణించారని, ఐదు ఇళ్ళు దగ్ధమై పోయాయని ఇక్కడి లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం ఒక ప్రకటనలో తెల్పారు.

ఆడ్వాన్సు పన్ను చెల్లింపవలసియున్న పన్ను చెల్లింపుదార్లకు సూచన

ప్రస్తుత సంవత్సరంలో పన్ను చెల్లింపుదారుని ఆదాయం (కేపిటల్ గెయిన్స్, లాటరీలు క్రాస్‌వర్డ్ పజిల్సు, గుర్రపు పందేలు, పేక లేక ఆకస్మిక లాభాలనిచ్చే ఆటలు వంటి ఇతరమూల నుండి లభించే ఆదాయాన్ని మినహాయించి) ఈ క్రింది మొత్తాలను మించినట్లయితే, అడ్వాన్సు పన్ను చెల్లించవలసి ఉంటుంది.

(అ) రూ. 2,500 ఒక కంపెనీ లేదా లోకల్ అథారిటీ అయితే

(ఆ) రూ. 20,000 రిజిస్టర్డు ఫర్మ్ అయితే

(ఇ) కనీసం ఒక సభ్యుని మొత్తం ఆదాయం గత సంవత్సరములో రూ. 18,000 మించి ఉన్న హిందూ అవిభక్త కుటుంబపు ఆదాయం రూ. 12,000 అయితే

(ఈ) తక్కిన సందర్భాలలో రూ. 18,000

గత గణింపులో లేదా రిటర్నులో, ఏది ఎక్కువైతే అది, ఆధారంగా ఫారమ్ నెం. 28-ఎలో, ఇంతకుముందు ఆదాయం పన్ను విధింపబడిన వ్యక్తులు, తమ బి.టి.ఓలకు అడ్వాన్సు పన్ను స్టేట్‌మెంటుని పంపవలసిన అవసరముున్నది. ప్రస్తుత ఆదాయాన్ని గతం కంటె తక్కువగా అంచనా వేసినప్పుడు, స్టేట్‌మెంటునకు బదులుగా ఫారమ్ నెం. 29 తో ఎస్టిమేటు పంపవలసి ఉంటుంది.

పన్ను చెల్లింపుదారుని ఆదాయంలో 75 శాతం లేదా అంతకుమించిన ఆదాయం 1985 డిసెంబరు 31 తర్వాత ముగిసే అకౌంటింగు పీరియడునకు చెందిన మూలము నుండి అయినట్లయితే స్టేట్‌మెంటు/ఎస్టిమేటును బి.టి.ఓ.కు తప్పనిసరిగా పంపవలసి వస్తుంది. 1986 సెప్టెంబర్ 15 లోగా ప్రథమ కిస్తును చెల్లించాలి.

ఇంతకు పూర్వం ఆదాయం పన్ను విధింపబడని వ్యక్తులు ప్రస్తుత ఆదాయపు ఎస్టిమేటు, దానిపై చెల్లించవలసిన ఆదాయం అడ్వాన్సు పన్నుంను ఫారమ్ నెం. 29 లో అడ్వాన్సు పన్ను కడవలసి కిస్తు చెల్లించవలసిన తేదీకి ముందుగా పంపవలసి ఉంటుంది.

నిర్ధారిత అవిభక్త కుటుంబాలు, తక్కిన వాటి విషయంలో వారు చెల్లించవలసిన అడ్వాన్సు పన్ను పదిహేను వందల రూపాయలకు మించినట్లయితే, ఆ ఆర్థిక సంవత్సరంలో అడ్వాన్సు పన్ను చెల్లించవలసిన అవసరముండదు.

ఈ నియమాలను స్వచ్ఛందంగా పాటించినప్పుడు వడ్డీ జరిమానాలు మున్నగు వాటిని చెల్లింపవలసిన అవసరం రాదు.

అడ్వాన్సు పన్నును సకాలంలో జమ చేయటాన్ని మరచిపోవద్దు

ఇన్‌కమ్ టాక్స్ డిపార్టుమెంటు

డైరెక్టరేట్ ఆఫ్ ఇన్స్పెక్షన్

(టేక్స్, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్)

న్యూ ఢిల్లీ-110001 davp86/202

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938–1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనఃబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. భాద్రపద మాస శు. నవమి: శుక్రవారం

1986వ సం. సెప్టెంబరు 12 : శుక్రవారం శు. నవమి : రా. 9–48. మూల : రా. 8–47. శేష వర్జ్యం : 7–18 వరకు. వర్జ్యం: సా. 7–17 మొదలు 8–47 వరకు. తె. 6–47 మొదలు.

1986వ సం. సెప్టెంబరు 13 శనివారం శు దశమి : సా. 7–32 పూ షా: సా. 7–16 శేష వర్జ్యం : 7–17 వరకు వర్జ్యం: రా 2–47 మొదలు 4–17 వరకు.

శ్రీ క్షయనామ సం. భాద్రపద మాస శు నవమి 12–9–1986 శుక్రవారం

స్వయం సమృద్ధి సాధించినట్లేనా?

కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి విషయమయి సంతృప్తి ప్రకటించబడుతోంది. మొత్తం మీద ఇక్కడ స్వయం సమృద్ధి సాధించినట్లే అంటున్నారు వివిధ వర్గాల నిపుణులు. కొన్ని పరఫరా – గిరాకీ సిద్ధాంతాల ప్రకారం ఇది నిజమేమోకాని భారతదేశంలో ఎక్కువశాతం మంది ఆహార పదార్థాల లేమితో బాధపడుతున్నారనటంలో సందేహం లేదు. ఒకవిధంగా చెప్పాలంటే ఇటువంటి వారికి కొనుగోలుశక్తి తక్కువ. ఇప్పటికీ సేకరణధర, మిగులు– నిలవలు మొదలయినవాటికి సంబంధించిన హెచ్చరికలు, వ్యాఖ్యలు ఎన్నో వెలువడుతున్నాయి. భూగోళం అంతటిని తీసుకుంటే – జపాన్, పాశ్చాత్యదేశాలు ఆహార పదార్థాలని తమకి కావలసిన దాని కన్నా చాలా ఎక్కువగానే ఉత్పత్తి చేసుకుంటున్నాయని తెలుస్తుంది. ఈ పరిస్థితులని దృష్టిలో ఉంచుకుని కొందరు నిపుణులు భారతదేశంలో సయితం గిరాకీని మించిన పరఫరా లభ్యం అవుతుందని అంటున్నారని మరి కొందరు నిపుణులు విమర్శిస్తున్నారు. ఈ దేశం జనాభా పెరుగుతున్న వైనాన్నీ, ఇక్కడ జనంయొక్క ఆహారం అలవాట్లలో వచ్చే మార్పులనీ లెక్కలోకి తీసుకున్నట్లయితే వ్యవసాయోత్పత్తిని మరింత అభివృద్ధి చెయ్యక తప్పదని ఇటువంటివారి అభిప్రాయం

క్రీ.శ.2000నాటికి భారతీయులకి ఏటా 2250లక్షల టన్నుల ఆహార ధాన్యాలపంట కావలిసివస్తుందని అంచనాలు వెయ్యబడ్డాయి. ప్రస్తుతపు ధోరణులు ఇంత పంటకి దాతిత్యయ్యగలవా? ఇక్కడా, అక్కడా మంచి వంగడాలు వాడబడవచ్చు కాని దేశంలో ఎక్కువమంది రైతులు ఇంకా ముతకరకం ధాన్యాన్నే పండిస్తున్నారనీ, ఎరువుల వాడకం బాగా తక్కువగా ఉన్నదనీ – ఇదంతా – మారినట్లయితే దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి అభివృద్ధి చెందదని భయపడక్కరలేదని "పంటలు పెరుగుతాయి. వాటికి తగినగిరాకీ ఉండితీరుతుంది"అని వాదించేవారు అంటున్నారు. అభివృద్ధికి దోహదాలు కల్పించకలిగిన వారు అధికంగా చిన్న రైతులపట్ల శ్రద్ధచూపించాలన్న సూచన తెలుపడుతోంది. ఈ సూచనని ఎవరూ కాదనలేరు. అయితే, చిన్న రైతుల పద్ధతులు మారటానికి అవరోధాలుగా ఉంటున్నవి ఏమిటి? వారికి ఏవిధంగా ప్రోత్సాహం కల్పించటానికి వీలవుతుంది? ఈ ప్రశ్నలకి సమాధానం తెలుసుకోవటం ఎంతయినా అవసరం. భారీపరిశ్రమలమీద మోజు తగ్గించుకుని వ్యవసాయం బాగు పడటానికి మరింత కృషి చెయ్యాలని ఉద్ఘాటించే వారి మాటలని ఇతరులు మరింత శ్రద్ధతో వినటానికి ప్రయత్నించవచ్చు.

'అంతా మన మేలు కొరకే'

రిజర్వేషనులని వ్యతిరేకిస్తూ ఉద్యమం లేపిన వారి నాయకులు ముఖ్యమంత్రిని కలుసుకుని తాత్కాలికంగా రాజీ చేసుకున్నారు. ఈ రాజీ సారాంశం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పువిషయంలో అప్పీలు చేసుకోరాదు. శ్రీ రామారావు దీనిని గురించి ఉద్యమం నాయకులకి అభయం ఇచ్చి నప్పటికీ వారికి ఆయన మాటమీద పూర్తినమ్మకం కుదరలేదని వారు విధించిన పరతులే చెబుతున్నాయి. రిజర్వేషనులని పెంచే ఆదేశం ఏ ఉద్దేశంతో జారీ చేశారో కాని ముఖ్యమంత్రి తాము చేసినదంతా ఉపసంహరించుకుంటున్నారనిపించేట్లుగానే ప్రవర్తిస్తున్నారు. తొందరపడి నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణకి ఇదంతా బలం చేకూరుస్తోంది. 1983 ప్రారంభంలో అధికారంలోకి వచ్చినప్పటినుంచి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న కొన్ని నిర్ణయాలు న్యాయస్థానాలలో సవాలు చెయ్యబడి నిలవలేకపోయాయి పెద్దమార్పులని విప్లవాలు అనటానికి వీలు ఉన్నదని కొందరు అంటారు. భారతదేశంలో పెద్ద మార్పులకి ఎప్పుడూ కొదువలేదు. పాశ్చాత్య దేశాలలో కొన్ని శతాబ్దాల కింద వచ్చిన పరిణామాలు ఇక్కడ కొంచెం ఆలస్యంగా వచ్చాయి. అయితే భారత జాతీయోద్యమం ఎన్నో రకాల విప్లవాలకి వీళ్ళు కలిగించింది ఎన్నో రకాల విప్లవాలకి ప్రోత్సాహం కల్పించింది. ఒక ప్రఖ్యాత కవి అన్నట్లు శూన్యం మీద తిరుగుబాటు ఏమిటి ?

రాజారామ మోహనరాయి, దాదాభాయి నౌరోజీ, బంకిమ చంద్ర ఛటర్జీ, మహాదేవ గోవింద రనడె, జ్యోతిబా పూలె, బాలగంగాధర్ తిలక్, గాంధీగారు – వీరంతా ఆధునిక భారత చరిత్రలో విప్లవాలని తీసుకువచ్చినవారే. అందరికన్నా పెద్ద మార్పులు తీసుకువచ్చినవారు గాంధీమహాత్ముడే అని సందేహం లేకుండా చెప్పవచ్చు. జాతీయోద్యమంతో మొదలయిన పరిణామాలకి ప్రతిక్రియలుగా కొన్ని ఉద్యమాలు రావటంలో ఆశ్చర్యంలేదు. చక్రవర్తి రాజగోపాలాచారి వంటివారు స్పష్టంగా తమ అభిప్రాయాలని చెప్పగలిగేవారు. ఆయన గొప్ప మేధావి, రాజకీయవేత్త. ఆయనతోసరితూగనివారు ఎందరోకూడా ప్రతిక్రియలుగా కొన్ని పనులు చెయ్యటానికి ప్రయత్నించవచ్చు. వారి ప్రయత్నాలన్నీ ఫలించకపోవటం సహజం. విప్లవాలు తమ సంతానాన్నే మింగుతాయని కొందరు చమత్కరిస్తూ ఉంటారు. ఫ్రాన్సులో, రష్యాలో సంభవించిన వాటిలో ఇటువంటిది తప్పకుండా జరిగింది. చిన్న సంస్కరణలకి లేదా వాటిని పోలిన వాటికి వ్యతిరేకంగా వచ్చే పంచలనాలు చివరికి నిరపాయకరంగానే ముగియటం హర్షదాయకంగానే ఉంటుంది. "అంతా మనమేలుకొరకే" అనుకుని అందరూ సర్దుచెప్పుకోవచ్చు.

గ్రామోదయ పథకం ఎవరికోసం?

మనదేశంలో అక్షరాస్యులు కేవలం 36 శాతం మాత్రమే. అయినా నిరుద్యోగ సమస్య తీవ్ర తరంగానే ఉంది. అరవ తరగతి ఉత్తీర్ణులైన వారిదగ్గర నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన వారి వరకు ఉద్యోగాల కోసం పేట సు ప్రారంభిస్తూనే వున్నారు. అలాంటప్పుడు ఏ ప్రభుత్వమైనా న్యాయాన్ని చేకూర్చగలదా? అయినా ప్రభుత్వం తన పరిధిలో తనవంతు కర్తవ్యాన్ని పూర్తిచేస్తుందనే చెప్పాలి. నిరుద్యోగ భృతిని అందచేస్తోంది. మరి కొంతమంది నిరుద్యోగులకు వివిధ రూపాలలో అనేక రకాలుగా అవకాశాలను కల్పిస్తోంది. అలాంటివాటిలో గ్రామోదయ పథకం ఒకటి. అయితే ఈ పథకం కొందరి స్వార్థంవలన, అధికారుల నిర్లక్ష్యత అవినీతి వలన పూర్తిగా దుర్వినియోగం అవుతోంది. ఏ ఉద్దేశ్యంలో స్వయం ఉపాధి కల్పన పథకాలు ఏర్పరచబడ్డాయో ఆ ప్రధాన ఉద్దేశ్యం మంటగలుస్తోంది.

గ్రామోదయ పథకం కేవలం నిరుద్యోగులకు సందంధించినది. ఈ పథకాన్ని 1978సంవత్సరంలో జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 1980లో తిరిగి అధికారంలోనికి వచ్చినస్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ ఈపథకాన్ని కొనసాగించారు. 1980 అక్టోబరు,2న ఈపథకాన్ని భారతదేశ మంతటా విస్తరించ జేశారు. అప్పటినుండి నేటివరకు గ్రామోదయ పథకంకొనసాగుతునేవుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయంతో, గ్రామీణ నిరుద్యోగుల సహాయ నిమిత్తంస్వయంఉపాధికల్పనక్రింద కొంతడబ్బునుమంజూరుచేస్తున్నారు. ఈసహాయాన్ని పొందటానికి కనీస అర్హత పదవతరగతి ఉత్తీర్ణత ఎటువంటిహామీగాని, స్వతహాగా అన్ని నిర్లక్ష్యం అనిచెప్పక తప్పదు. సంబంధిత బాంకు అధికారులు బచ్చితంగా అభ్యర్థులు డబ్బును సద్వినియోగ పరుస్తున్నారో' లేదో పట్టించుకోవటం లేదు. అసలు అభ్యర్థులపై 'నిఘా' లేదనేచెప్పాలి. డబ్బుఇవ్వడంతోటే తమవంతుపనిఅయిపోయిందని చేతులు దులుపు కొంటున్నారు. అధికారులు, అభ్యర్థులకు డబ్బును అంచెలంచలుగా ఇవ్వక, ఒకే మొత్తంగా ఇస్తున్నారు. అభ్యర్థులు నెలకోసారి వడ్డీ చెల్లించక పోయినా, 'అసలు' కొంతైనా జమ కట్టక పోయినా అధికార్లు నోరు మెదపటం లేదు. ఇక జిల్లా అధికారులు రాజకీయ వత్తిడికి లొంగిపోయి, అభ్యర్థి నిరుద్యోగి అవునా? కాదా? ఆర్థికంగా ఉన్నవాడా? లేనివాడా? అభ్యర్థికి స్వయం ఉపాధి క్రింద జీవించాలని వుందా? లేదా? అనే విషయాలను ఏ మాత్రం పట్టించుకోక, ఉదాసీనవైఖరిని అవలంబిస్తున్నారు. ఎలా బడితే అలా అభ్యర్థులను నిర్ణయం చేస్తున్నారు. అలాంటప్పుడు ఈ పథకాల వల్ల లాభం పొందేది నిరుద్యోగులు కాదు. పలుకుబడి గలవాడు. ఉన్నవాడు మాత్రమే!

గ్రామోదయ పథకంలో ఇలా అవక తవకలు జరుగుతుంటే వాటిని గురించి ఏమాత్రం పట్టించుకోక, ప్రస్తుతం ఇచ్చే 25 వేలు చాలటం లేదని దానిని 50 వేలకు పెంచాలని ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి ప్రకటనలో పేర్కొనటం విచారకరం. అలాగని ప్రభుత్వం ఏమాత్రం జర్యలు తీసికోవటం లేదని భావించ కూడదు. డబ్బును చెల్లించని వారిపై, డబ్బును తీసికొని అసలు ఏ వృత్తినీ చేపట్టని వారిపై ఎందుకు చర్యలు తీసికోవటం లేదని ఓ అధికారిని ప్రశ్నించగా ప్రభుత్వంవాడు నిఘా వేస్తున్నారని. అయితే చాలా వరకు గ్రామోదయ పథకాలు అవక తవకలుగా వున్నాయని ఆయన తెలియజేశాడు. అలాగే బ్యాంక్ అధికారులను 'మీరెందుకు అభ్యర్థులపై చర్యలు తీసికోవటం లేదు, వారి దగ్గరి నుండి డబ్బులు ఎందుకు వసూలుచేయలేక పోతున్నారని' ప్రశ్నించగా, ఒక్కొక్క బ్యాంకుకు ఒకే ఫీల్డ్ ఆఫీసర్ వుంటాడని, అతను అనేక రకాల పనులను నిర్వహించవలసి వస్తుందని, అందువలన పూర్తిగా నిఘా వేయలేక పోతున్నామని వాడు తెలియజేశాడు.

ఏమైనా ప్రభుత్వంవాడు ఈ విషయంపై గట్టి చర్యలను తీసికోవాలి. తరచూ తనిఖీజరగాలి. మోసం చేసిన వారిని కఠినంగాశిక్షించాలని అనిపించికి పాల్పడ్డవారి పథకాన్ని రద్దుపరచి, వారిద్వారా మొత్తండబ్బును రాబట్టాలి ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగులకు మాత్రమే ఈపథకాన్ని వర్తించేటట్టు చేయాలి. కేవలం ఒక్క 'సర్టిఫికెట్'పై ఆధారపడి డబ్బును ఇవ్వటము సబబుకాదు. అవసరమైతే తెలిసిన వ్యక్తిచేత 'హామీ' తీసుకోవాలి. వారు ఫలానా వృత్తి చేపడతామని చెప్పినప్పుడు, అది లాభదాయకంగా వుంటుందా? లేదా? ఆలోచించి డబ్బును మంజూరు చెయ్యాలి. ప్రతి నెల వారు బ్యాంకులో డబ్బును జమ చేస్తున్నారా? లేదా? తెలుసుకొని, చెల్లించనివారిని గురించి 'వాకబు' చెయ్యాలి. నిరుద్యోగులకు అవకాశాన్ని కల్పించామని పంతో షించటం కంటే, ఇచ్చే డబ్బు సరిగా సద్వినియోగం అవుతుందా? లేదా? అని పరిశీలించటం ఎంతో శ్రేయస్కరం.

– చేగిరెడ్డి సత్యనారాయణరెడ్డి

అణుయుద్ధంవస్తే?

ఆర్యా. మొదటి ప్రపంచయుద్ధపు విషాద ఛాయలు యింకాప్రపంచంపురవళకముందే రెండవప్రపంచ యుద్ధపు భీకరతెరలు ప్రపంచాన్ని పీడకుండనే హిరోషిమా నాగసాకిల ప్రజల శవాలచితి మంటలు విషాదస్మృతులు ప్రపంచమానవాళిగుండెల నుండి చెరిగిపోవక ముందే 3వ ప్రపంచయుద్ధానికి రంగం సిద్ధం చేసి మానవుల్రతుకులతో ఆడుకొనే అమెరికా అధ్యక్షులు రీగన్ని ఏమనాలో? మరొక దేశాన్ని బాంబులతో నాశనం చేయాలనుకొనే వాడిదేశం మాత్రం ధ్వంసంకాకుండా ఆగుతుందా?

ప్రళయే ప్రజలకు అవసరంలేనిపోటి ఈరీగన్‌కు మాత్రంఎందుకు? మనం సృష్టించుకొన్న ఈసుందర మానవవనాన్ని కాపాడుకొందాం. రేపటిపౌరుల జీవితాలను రక్షణకల్పించే శాంతివార సత్వపంపదగా పంచుకుందాం. మానవాళిమారణహోమం మాకొద్దని ముక్తకంఠంతో మనం ఘోషించినాడు ఈ అణ్వాయుధాలు అణుక్షిపణులుతయారీలను అగ్రరాజ్యాలు నిలుపుచేయక తప్పదు.

జి. కోటయ్య చెన్నెపల్లి గ్రామపంచాయితీ, గుత్తి' ఆర్. ఎస్.

"భూజల ప్రళయం"

ఆర్యా, ఈనాటి దేశపరిస్థితి టి.వి.లో చూస్తుంటే మనంవినిస్తున్న ఈభూమికి జల ప్రళయం సంభవిస్తోందా అనిపిస్తోంది. ఏ ప్రదేశంలో చూసినా వరదలు తుఫానులు గమనించవచ్చు! మొన్నటి రాష్ట్రంలోని వరదలు–దానివలన అనేక వందల గ్రామాలు నీట మధ్యలో యిరుక్కుపోయి వుండటం టి.వి.లో చూసినవారికి బాగా అర్థం అయి వుంటుంది. చూస్తుంటే పురాణాలలో చెప్పినట్టుగ ఈ భూమిమీద వున్న సదులన్నీ పొంగి పొర్లడం భయంకరం అయిన వర్షాలు కురియడం నిరంతరం జరిగితే ఈ భూమీ ఎంతటి భయంకరమయిన స్థితిలోవుండడం జరుగుతోందో అర్థం అవుతుంది. విశ్వంలో ఆధారం లేకుండా తిరుగుతున్న మనం నివసిస్తున్న ఈ భూమి పరిస్థితి ప్రస్తుతం కలియుగాంతంఘటు చివరిదశ ఎలా వుంటుందో చూడాయగా ఆ వరదలు చూపించాయని అనవచ్చు!

అందుకే మన పురాణాలు అద్భుతా అయినాయి!

కె. యస్. రామాంజనేయులు, (విష్ణు రామ్). 9–298 గౌరీ శంకర పురం, గుడివాడ–521 301.

చలపతి-గణపతి — కళ్యాణి



లేఖలు

వరద బాధితులు

ఆర్యా. గోదావరినదికివచ్చినఉధృతమైన వరద పశ్చిమ గోదావరి జిల్లా స్వరూపాన్ని మార్చి వేసింది. సర్వస్వంకోల్పోయిన బాధితులకు అందిస్తున్న సహాయం కంటి తుడుపు మాత్రమే. రైతులకు వెంటనే స్వల్ప వడ్డీపై రుణ పడుపాయం కలిపిస్తే కనీసం మిగిలిన కొద్దిపాటి పంటనైనా కాపాడుకోగలరు. ఇళ్ళు కోల్పోయిన వేదలకు శాశ్వత ప్రాతిపదికపై పక్కా ఇళ్ళు నిర్మించాలి.

పనుపు లేటి వెంకటరమణ, రేలంగి,

హర్షనీయం

ఆర్యా. 29–8–86న మా అభిమాన దినపత్రిక (ఆంధ్రపత్రిక)లో ప్రచురితమైన "చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్" వార్త మాకెంతో ఆనందం కల్గించింది. ఈనాడు ఎందరో నటులున్నారు. తమ క్రేజ్‌నుబట్టి డబ్బు బాగా సంపాదిస్తున్నారు కాని తమకు ఆ స్థానం కల్పించిన ప్రజలకు ఉపయోగించాలా ఏ కార్యక్రమం (వరద,తుఫాన్‌లలో తప్ప) చేపట్టుట లేదు. దానికి విరుద్ధంగా అనతికాలంలో ఆశేష ప్రజాదరణ సంపాదించిన యువ నటుడు చిరంజీవి కోటి రూ॥లో ఎందరో ఆపదలో ఉన్నవారికి, అభాగ్యులకు నేత్రములు, మూత్రపిండాలు ఏర్పాటు చేసే "చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్" స్థాపించడం ఎంతో ప్రశంసనీయం. తనను ఎక్కువగా అభిమానించే బాలబాలికలకు సహాయం చేయడం కూడా ఈ ట్రస్ట్ లక్ష్యమని చెప్పి, ఏదైనా ముందు అనుసరించి చూపే విధంగా తన కళ్ళు మూత్రపిండాలు ఈ ట్రస్ట్‌కు దానం చేయడం చిరంజీవి దయార్ద్ర హృదయానికి, మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం, అందరికంటె ముందు వరద బాధితులకు 2 లక్షల రు॥లు విరాళమిచ్చి, ఈ ట్రస్ట్‌లు ఏర్పాటు చేసినందుకు యువ నటుడు చిరంజీవికి ప్రత్యేక అభినందనలు.

ముద్రగడ వెంకటేశ్వరరావు(శ్రీను), దవర్నమెంట్, టి. టి. ఐ. ఏలూరు–1

శీర్షికలు

ఆర్యా, ఆంధ్రపత్రిక (దినపత్రిక)లో ప్రచురించబడుతున్న డెయిలీ సీరియల్ 'ప్రణయసౌధం' వినూత్నంగా ఉండి మాఇంటిల్లిపాదిని అలరింపజేస్తున్నది, 'రచయిత్రి' గార్కి కృతజ్ఞతాకుసుమాంజలి.

ముఖ్యంగా 'ఆదివారం అనుబంధం'లో ప్రచురించే. వివిధ జిల్లాలలోని దేవాలయాలు వాటియొక్క ప్రాశస్త్యం, చరిత్ర, అలాగే వీ. గణపతిశాస్త్రిగారి 'శ్రీ కృష్ణ భాగవతం, సీరియల్‌గా ప్రచురిస్తున్న 'మాంట్ క్రిస్టోఅధినేత', ఇంకా సైన్స్‌స్కోప్ మొదలయినవి విజ్ఞానదాయకంగాను వివరణాత్మకంగాను ఉంటున్నాయి. వందనాలు

కె. శివరామిరెడ్డి (స్వజన) నందిగామ 522306.

ఉత్తరకాండ

–యమిశిల పద్మజారుద్రమ్

1వ సర్గ

ఏతేన దానవేంద్రాశ్చ తథాన్యే బలవత్తరాః
వశంనీతా బలవతా పూర్వే పూర్వతరాశ్చయే 33

ఎందరో దానవపతులు, బలవంతులైనవారిలో పేరుగల బలవంతులూ అతి ప్రాచీనులూ అయిన దానవవీరులూ ఆ పురుషుని చేతిలో అణగిపోయారు. అంత బలవంతుడా పురుషుడు.

బద్ధస్నేహ మనేనైవం కృతాంతో దురతిక్రమః
కపేనం పురుషోలోకే వం తయవ్యత మానవః 34

ఆ పురుషుడే నన్ను ఇలా బంధించి యిక్కడ ఉంచినవాడు. సర్వనాశం చెయ్యగలవాడు. ఎవరికీ దాటరానివాడు. అతనిని లోకములో ఎవ్వరూ మోసగించలేరు.

సర్వభూతావహర్తాపై యనేన ద్వారి తిష్ఠతి
కర్తా కారయితా చైవ ధాతా చ భువనేశ్వరః 35

ఆ ద్వారపాలకుడుగా ఉన్న పురుషుడు అన్ని ప్రాణులనూ ఇచ్చే తన్ను మూయించగలడు. చేసేవాడు, చేయించేవాడు, సృష్టికర్త, భువనేశ్వరుడు ఆయనే.

(సశేషం)

దినఫలం

12–9–86 శుక్రవారం శక. సం. 1908 – భాద్రపదం – 21

మేషం: చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొన్నట్లు! ఆలోచనా రహితంగా ఒకపని చేసి, ఏదవ వచ్చాక్కాత్తా పడుతారు. అదికాదుల మెప్పు నందుకొంటారు, చెడిన వానిని బాగుచేసి కుంటారు

వృషభం: ఇటీవల ఈ రాశివారు చాలమంది దెబ్బ తిన్నారుగా! ముందు జాగ్రత్త గైకొని ఉంటే అంత దెబ్బలేదు. ఆరోగ్యరీత్యా కూడా అంతే. విద్యావిధానాన పెంపు చేకూడుతుంది. అదాయమున్నది.

మిథునం: మాటకు విలువ పెరుగుతుంది. ఆదాయ మున్నది. నూతన వ్యాపారమందు మేలున్నది. వస్తు సేకరణకు అనుకూలం పెద్దల సాంగత్య మున్నది. కళారంగాన మేలున్నది. ఆదాయ మున్నది.

కర్కాటకం: సుఖ కాంతులు. ఆరోగ్యమందు వృద్ధి. ప్రజాదరణ, నూతన వ్యక్తుల పరిచయం. పేరు ప్రతిష్టలు రావటం, ఎంతో కాలం రాని డబ్బు ఈ దినాన అందుతుంది.

సింహం: ఉత్తరాల మూలాన ముఖ్యవిషయాలు తెలిసికొంటారు. ప్రభుత్వం వలన రావలసిన డబ్బు అందుతుంది. రాజకీయంగా మేలే. యత్నిస్తే మేలే. పేరు ప్రతిష్ఠలురాగలసమయం. అధికారం పెరుగుతుంది.

కన్య: నూతన వ్యవహారా లందు చొరవ కల్గుతుంది. పెద్దల సాహచర్యం లభిస్తుంది. అనుకోకుండా ఒకానొక వ్యవహారంలో మేలు చేకూడుతుంది. ఈవివరాలు ముందుగా తెలిసికొంటే మంచిదేగా.

తుల: న్యాయానికి పాటు పడుతారు. అదిమంచిదే కాని శ్రమ కరమే. ఉద్రేకం కలిగే దినం. అలా ఉద్రేకులు కావటం మేలుగాదు. తెనుకముందుఆలోచించండి. వ్యాపారరీత్యా శ్రమకరంకావచ్చు

వృశ్చికం: అధికారం వృద్ధి అవుతుంది. రావలసిన డబ్బు అందుతుంది. శ్రమిస్తే మీకు రావలసిన డబ్బు అందుతుంది. వ్యవహార రీత్యా వ్యాపార రీత్యా అనుకూలమే. మిత్ర సందర్శన, వస్తు సేకరణ

ధనుస్సు: బాగా దెబ్బతిన్న తోటలు, దొడ్లు బాగు చేసికొన యత్నిస్తారు. వ్యాపారాన మేలున్నది. స్థితియందు పెంపు గలదు. నూతన వస్తు సేకరణకు అవకాశం. ఆదాయ మందు వృద్ధి చేకూడుతుంది.

మకరం: త్రికరణ శుద్ధిగా మీకు గావించే పనులందు లోటురాదు. రాజకీయరంగాన మీకు మేలు. బంధుమిత్రుల సమాగమం. వృత్తి యందు పెంపు, కళారంగాన మేలు. ధనాదాయం.

కుంభం: ఆరోగ్య విషయంగా జాగ్రత్త పడవలసిన సమయం. వ్యవహార రీత్యా మేలే, ఒకానొక విషయంలో మీ ఆశయం నెరవేరు వరకు పోరాడండి. వస్తు సేకరణకు అవకాశ మున్నది.

మీనం: దూర ప్రాంతాలనుండి బంధుమిత్రులు రాగలరు. ముఖ్య విషయాల గూర్చి చర్చిస్తారు. ఉత్తరాం మూలంగా మేలున్నది. కొందరకు నూతన బాహాటాను కూలం.

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ఇళ్ళు, ఇళ్ళ స్థలాల పట్టాలు ఇకమీదట ఇల్లాలి పేరిట మంజూరు: మంత్రి వెల్లడి

నల్గొండ, సెప్టెంబరు 11:

ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలలో మహిళలకు 30 శాతం ఉద్యోగాల రిజర్వేషన్‌ను ఖచ్చితంగా అమలుచేయటానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదని మహిళా సంక్షేమం, టూరిజం|కాశాల మంత్రి శ్రీమతి పత్తిమణెమ్మ విలేకరులతో అన్నారు.

ఐదోసారి ఇళ్ళకాలనీలు ఇకపై ఇళ్ళస్థలాలు, పక్కా యిళ్ళు మంజూరుచేసే సందర్భంగా పదవ స్థలాలను,ఇళ్ళను గృహిణి పేరిట యివ్వటం జరుగుతుందనీ, ఇందువల్ల ప్రభుత్వం ద్వారా లభించిన ఆస్తిని మగవాడు అమ్ముకునే అవకాశం నిరోధించబడగలదనీ ఆమె అన్నారు.

మహిళా సంక్షేమ టూరిజం కాశాలను చక్కదిద్దటానికి ఆయా కాశాల అధికార్లతో త్వరలోనే సమీక్ష సమావేశాలు జరుపగలమని మంత్రి అన్నారు.

టూరిజం డేవలప్‌మెంట్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ సుబ్బారావుతో కలిసి నాగార్జునసాగర్‌ను సందర్శించిన మంత్రి నాగార్జునసాగర్‌ను విదేశీయులను ఆకర్షించే టూరిస్టు కేంద్రంగా తీర్చిదిద్దడానికి తీసుకోవలసిన చర్యలను పరిశీలించారు.

జపాన్, దక్షిణకొరియా దేశీయుల నికర్షించే విమిత్తం ఈ ప్రాంతాన్ని ఒక ప్రపంచ బౌద్ధ కేంద్రంగా పెంపొందించటానికి ఆ ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి అన్నారు.

సాగర్‌లోనూ, విజయవాడలోనూ జలక్రీడాకేంద్రాలను ఏర్పాటుచేయటం జరుగుతుందని ప్రస్తుత లాంచీలస్థానే పైబర్‌గ్లాస్ పడవలను ప్రవేశ పెడతారని గెస్ట్‌హౌస్ పడుపాయాలను పెడుగు పరుస్తారని ఆమె అన్నారు.

తిరుపతి, హుస్సేన్ సాగర్‌లను కూడ టూరిస్ట్ కేంద్రాలుగా పెంపొందించగలవాని ఆమె అన్నారు.

నల్గొండ, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, పశ్చిమ గోదావరిజిల్లాలలో అర్య అంగన్‌వాడి కార్యకర్తల శిక్షణ శిబిరాలు నెలకొల్పే ప్రతిపాదన వుందని ఆమె అన్నారు. (కం)

ఇళ్ల కేటాయింపులో అవకతవకలపై నేడే విచారణ

అళ్ళకూడు, సెప్టెంబర్ 11:

కర్నూలు జిల్లా అళ్ళకూడులో పీర్ దర్గాటాకీస్ సమీపంలోని ఐదోనవర్గాల కాలనీలో కొళ్ళత గృహాలు కేటాయించబడిన 151 మందిలో 29 మందికి స్వంత గృహాలు ఉన్నట్లు ధ్రువీకరణలు అందాయి. ఈ 29 మందికి కర్నూలుఆర్డీవో సంతాయిష్ నోటీసులు జారీచేశారు. దీనిపైఅభ్యర్థులు సంతాయిషీలు పంపుకున్నారు.

ఈ నెల 12వ తేదీనమండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో బహిరంగ విచారణ జరిపి తగువిధంగా తీసుకుంటామని కావున యీ 29 మంది అభ్యర్థులు 12వ తేదీ హాజరు కావాలని తెలిపారు. (కం)

లాకప్‌లో మృతుని కుటుంబానికి రు 10 వేలు

హైదరాబాద్, సెప్టెంబర్ 11:

నల్గొండజిల్లా తుంగుర్తి సమితిలోని గొట్టిపర్తి గ్రామ నివాసి హరిజనుడైన స్వర్గీయ మూసర్ల అంజయ్య సెప్టెంబరు 6వతేదీన తుంగుర్తి పోలీసు స్టేషనులో పోలీసు నిర్బంధంలో చనిపోయారు. అందుకుగాను నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ.పి.సి. సత్యనారాయణ మృతుని కుటుంబానికి ఎక్స్-గ్రేషియాగా రూ 10,000లను మంజూరు చేశారు. వ్యవసాయం ఓమిత్తం ప్రభుత్వ భూమిని సేకరించి షెడ్యూలు కులాలవారికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల క్రింద తమని కుటుంబ సభ్యులకు అన్ని విధాల సహాయం సమకూర్చవలసిందిగా తుంగుర్తి మండలరెవిన్యూ అధికారిని కలెక్టరు అడేశించారు. అంతేగాక పోలీసునిర్బంధంలో చనిపోయిన మాదర్లఅంజయ్య భార్య విషయమై విచారించేందుకు మేజిస్టీరియల్ విచారణకు కూడా ఉత్తర్వులు జారీచేశారు.

ఉద్యమం సాగుతుంది: సాయికిషోర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11:

ఇది ఇలా ఉండగా డా॥ వై. సాయి కిషోర్‌చౌదరి నేటి ఉదయం కొందరు అనుచరులతో కలిసి ఉస్మానియా మెడికల్ కాలేజీలో చర్చలు జరిపారు. చర్చల వివరాలు తెలుపటానికి ఆయన విరాకరించారు.

రెడ్డి హాస్టల్‌లో జరిగిన చర్చల కెందుకు హాజరవలేదని ప్రశ్నించగా "కొన్ని పెర్సనల్ పనులవల్ల" అని జవాబిచ్చారు. ఉద్యమాన్ని కొనసాగిస్తామని మరో ప్రశ్నకు జవాబిచ్చారు.

రిజర్వేషన్ అనుకూల బంద్ విజయవంతం

అనంతపురం, సెప్టెంబర్ 11:

సమ సంగ్రామ పరిషత్తు, వెనుకబడిన తరగతుల సంఘం, రిజర్వేషన్‌ల పరిరక్షణ సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో బంద్ విజయవంతమయింది. ఆర్. టి. సి. బస్సులు ప్రయివేట్ బస్సులు నడవలేదు. విద్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలు, హోటళ్లు, సినిమాలు పనిచేయలేదు. మొదట కొన్ని దుకాణాలను తెరిచినా తర్వాత కార్యకర్తల విజ్ఞప్తి మేరకు మూసేశారు. (వి)

న్యాయ విచారణకు పోలీసుసంఘం డిమాండ్

హైదరాబాదు, సెప్టెంబర్11:

సచివాలయం వద్ద గత 3, 4 తారీఖుల్లో జరిగిన సంఘటనల గురించిదర్యాప్తు చేయటానికి న్యాయ విచారణ జరిపించాలనీ, ప్రస్తుతం దర్యాప్తు జరుపుతున్న ముగ్గురు సభ్యుల కమిటీ స్థానంలోనే న్యాయవిచారణకు అదేశాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ పోలీసు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఈ సంఘటనలపై కూలంకషంగా తర్చించటానికి పోలీసు సంఘం అత్యవసర సమావేశాన్ని జరిపిన మీదట న్యాయ విచారణ జరపమని ప్రభుత్వాన్ని కోరేందుకు నిర్ణయించుకున్నదని సంఘం అధ్యక్షుడు శ్రీ సి. పట్టాభిరామన్. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. మాధవరెడ్డి తెలిపారు.

కమీషన్ జరుపుతున్న దర్యాప్తుకన్నా న్యాయ విచారణ జరిపితేనే చాలా విషయాలు వెలుగులోకి వస్తాయని వారు అభిప్రాయపడినారు.

రెండు నెలల రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళన శాంతియుతంగానే కొనసాగినట్లు పేర్కొనటం జరిగినప్పటికీ 500 ఆర్. టి. సి. బస్సులు. 50 ప్రైవేట్ వాహనాలు, 26 ప్రభుత్వ వాహనాలు ఈ ఆందోళనలలో ధ్వంసమైనాయని పోలీసు సంఘం తెలిపింది.

సుమారు 2600 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ శాంతియుత ఉద్యమం ద్వారా శాంతి భద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నించినందు వల్ల అరెస్టయ్యారని ఇది కేవలం జంటనగరాలలోని సంఖ్య మాత్రమేనని పోలీసు సంఘం పేర్కొంది.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

గ్రీస్, యుగోస్లేవియా, పోలండ్ దేశాలలో అక్టోబరు 30 నుండి రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ పదిరోజులపాటు పర్యటిస్తారు.

సింగిల్ విండో : కేంద్రం లేఖకు 2 రోజుల్లో జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11:

సింగిల్‌విండోపద్ధతికి కేంద్రప్రభుత్వం అనుమతి లభించగానే ఆరు మాసాలలో రాష్ట్రంలోని సహకార సంస్థలను పునర్ వ్యవస్థీకరించి, అనంతరం ఎన్నికలు జరుపుతామని సహకార శాఖ మంత్రి శ్రీ యానమల రామకృష్ణుడు వెల్లడించారు.

సహకార సంస్థలను ఎలా పునర్‌వ్యవస్థీకరిస్తారు. దానికి ఎంతకాలంపడుతుంది? వీటివల్ల వచ్చే న్యాయ పరిపాలన, ఆర్థిక, నిర్వహణ పరమైన చిక్కుల్లో గూర్చి వివరించ వలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రాన్ని అడిగిందనీ, వీటికి సమాధానాలను రెండురోజుల్లో అధికారులతో పంపిస్తున్నామని మంత్రి చెప్పారు.

సహకార సంస్థలను పునర్ వ్యవస్థీకరించడానికి సహకార సంఘాల చట్టాన్ని సవరించి తీరాలని శ్రీ రామకృష్ణుడు గురువార సచివాలయంలో పత్రికలవారికి చెప్పారు.

సహకార సంఘాల పునర్ వ్యవస్థీకరణకు అరు నెలలు పడుతుందనీ, అది అయిన తర్వాత ఎన్నికలు జరుపుతామని ఆయన చెప్పారు.

సింగిల్ విండో పద్ధతికి కేంద్ర ఆమోదం వచ్చాక సంస్థల పునర్ వ్యవస్థీకరణ గూర్చి మంత్రి వర్గంలో చర్చించి చట్టానికి తగు సవరణలు చేస్తామనీ, శాసనసభ సమావేశం లేకపోతే ఆర్డినెన్సు జారీచేయవలసి వస్తుందని ఒక ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

మొదటిదశలో గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం, వినియోగదారుల సంఘాలు, మార్కెటింగ్ సొసైటీలు, ఆగ్రోబ్రోసింగ్ యూనిట్లు విలీనం చేస్తారు. మండలానికి 1నుండి 3సంఘాలు ఉంటాయనీ మండల ప్రధాన కేంద్రంలో తప్పకుండా ఒక సంఘం ఉంటుందని మంత్రి తెలిపాడు. రాష్ట్రంలో ప్రస్తుతం 6612 ప్రాథమిక సహకార సంఘాలు ఉన్నాయనీ, అవి 3005 సంఘాలుగా అవుతాయని ఆయన వివరించాడు.

ఇక రెండవ దశలో జిల్లా స్థాయిలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు. ఇప్పుడు వున్న జిల్లా వ్యవసాయ అభివృద్ధి బ్యాంకులు బ్రాంచీలు విలీనం చేయబడతాయి. ఇవి స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక రుణాలను ఇస్తాయి.

మూడవ దశలో రాష్ట్ర స్థాయిలో ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకులో రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు విలీనం చేయబడుతుంది.

కుర్రకారు కలెక్టర్లు, హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి-ఇక సహాయచర్యలు ఎక్కడ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11:

వరద బాధిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు ప్రభుత్వం చేబుతున్నట్లుగా, యుద్ధప్రాతిపదికపైన గాక చాలా మందకొడిగా జరుగుతున్నాయని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంకట్రావు నేడు విమర్శించారు.

యీ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వరదలకు గురైన తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, భద్రాచలం, బూర్గంపాడ్ ప్రాంతాలలో పర్యటించి వచ్చిన అనంతరం ఆయన విలేకరులతో మాటాడుతూ వరదలవల్ల మునుపెన్నడూ కనివిని ఎరుగని నష్టం జరిగిందని వివరించారు.

మొత్తం 200 గ్రామాలను, 2500 కిలోమీటర్ల విస్తీర్ణంలో తామ పర్యటించామని తెలిపారు. అనేక చోట్లగండ్లుపడి పంటలకు,ఇండ్లకు, పొలాలకు, పొగాబ్యారన్లకు తెలుగు వ్యవస్థలకుతీరనినష్టంజరిగిందనీ, గ్రామాలకు గ్రామాలే నేల మట్టమయ్యాయని చెప్పారు. జనం అనుభవించిన కష్టాలను కష్టాలను గురించి తెలుసుకోవాలంటే స్వయంగా గ్రామాలలో పర్యటించాలి తప్ప అధికారులను పంపిహెలికాప్టర్‌లలో తిరిగితే వారికి సహాయంజరగదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి స్వయంగా వరద ప్రాంతాలలో ఉంటే పనులు మరింత వేగిరపడుతాయని చెప్పారు. సహాయ కార్యక్రమాలలో అధికారులకు అనుమానాలేమైనా ఎదురైతే విస్తృతిఅయి అప్పటికప్పుడు నిర్ణయాయి తీసుకునే వీలు కలుగుతుంది అన్నారు.

రిజర్వేషన్లపై చర్చలు జరుపుతూ ముఖ్యమంత్రి హైదరాబాద్‌లో సమయాన్ని వృధాజేసేకంటే రాజమండ్రిలో మకాంపెట్టి ప్రతిరోజు కాడులో దెబ్బతిన్న గ్రామాలను సందర్శిస్తే సహాయ కార్యక్రమాలు పుంజుకొంటాయని సూచించారు. వరదలనుంచి ప్రజలను రక్షించడంలోనూ సహాయ కార్యక్రమాలు చేపట్టడంలోనూ జిల్లా కలెక్టర్లు దాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారని అనుభవంలేని కుర్ర వాళ్ళను కలెక్టర్లుగా నియమించడమే ఇందుకు కారణమని చెప్పారు. మామూలుగా జూలై ఒకటినుంచి అక్టోబర్ 31 వరకు రాష్ట్రంలో వరదలువచ్చే సమయమని ఈ విషయంలో ముందుగా జాగ్రత్త పడి ఆహారపదార్థాలను నిల్వచేసుకోడానికి కావలసిన లాంచీలను, గండ్లుపడకుండా చూసేందుకు ఇసుకబస్తాలను సిద్ధంగా ఉంచవలసిందని ఆయన అన్నారు. సహాయ కార్యక్రమాలకు చాలినన్ని లాంచీలు తెప్పించాలని కోరితే ఖమ్మం జిల్లా కలెక్టర్ ట్రావెలర్స్ బంగిళాలో కూర్చుని వరదలు రాకుండా దేవుని ప్రార్థించాలని అనిఅన్నారనిచెప్పారు. 12 ,13,వ తేదీలనుంచి వరదలు ప్రారంభమైతే ఖమ్మం కలెక్టర్ 15వ తేదీన గాని ఆ ప్రాంతాలకు చేరలేదని తెలిపారు. పోంవరం ప్రజలు ఇసుక బస్తాలువేసి గండి పడకుండా ఒక రోజు కాపాడుకున్నారని రక్షణ కోసం అధికారులను ఎంత కోరినా వారు ఆ ప్రాంతాలకువెళ్లలేదని అన్నాడు. గ్రామాధికారులను తీసివేయడం వల్ల ప్రభుత్వానికి గ్రామంలో ఒక సొంత ఏజెన్సీ అనేదిలేకపోవడం వల్ల కూడా సమన్వయం జరగలేదని చెప్పారు.

మండల స్థాయి కమిటీలు

జిల్లా స్థాయిలో అఖిలపక్ష కమిటీలు వేసి సహాయ కార్యక్రమాలను విస్తృతంగా అమలుజరుపుతామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ఆచరణలో అమలుకాకపోవడంలేదని తెలుగు దేశం పార్టీ వరద రాజకీయాలను అసహిస్తున్నదని విమర్శించారు.

కాసన పట్టాలు సిఫార్సు చేసినవారికే సహాయం అందించే పద్ధతి ప్రవేశ పెట్టారని దీనిపై ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని అన్నారు. లక్ష రూపాయల పనులన్నీ తెలుగుదేశం పార్టీ చెప్పినవారికి నామినేషన్‌పై ఇస్తున్నారని ఇందులో మంత్రులు పాత్ర ఉందని తెలిపారు.

ఇప్పటికైనా అన్నీ పార్టీల సహకారం కావాలని ముఖ్యమంత్రి అనుకుంటే ప్రతి మండలస్థాయిలో కూడా అఖిలపక్ష కమిటీలు వేసి విస్తృతపాఠంగా సహాయ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

జరిగిన నష్టం గురించి కేంద్రానికి వివరంగా తెలిపితే ఎక్కువ సహాయం అందడానికి అవకాశం ఉందని చెప్పారు.

స్థానికంగా ఉన్న కాంగ్రెస్ కమిటీలు సహాయ కార్యక్రమాలను సమర్థవంతంగా చేపడుతున్నాయనీ, ఎ.ఐ.సి.సి. విరాళంగా ఇచ్చిన 5 లక్షల రూపాయలు కార్యక్రమాల కోసం అ కమిటీలకే అందిస్తామని ఆయన తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానంగా వరదబాధితులకు విరాళం వసూలుచేయాలని పి.సి.సి. ఆదేశం ఇవ్వలేదని చెప్పారు.

వరదదెబ్బతిన్న ప్రాంతాలలో రైతులు రెండవ పంట వేసుకునేందుకు రింగ్ బండ్లువేసి నీరందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పప్పుకాడు, చిన్నకాడు రైతులకు, సబ్సిడీపైన ఎడువులు విత్తనాలు సరఫరా చేయాలనీ దెబ్బతిన్న పెద్దరైతులు రుణాలు కూడా వాయిదావేసి కొత్తగా రుణాలను ఇవ్వాలనికోరారు. పొగాకు బ్యారన్ల మరమ్మత్తుకు రుణం ఇవ్వాలని అన్నాడు

పొలాల్లో పేరుకుని పోయిన ఇసుక మేట తొలగించాలని ప్రభుత్వం ఇప్పుడు తొలగించాలని చెప్పారు. దెబ్బతిన్న ఇండ్లస్థానే పక్కా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు.

ఆంధ్రాబ్యాంకుచే వీసా ప్రీమియం అంతర్జాతీయ క్రెడిట్ విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 11:

అత్యంగం బ్లాంకెట్ ఎక్స్‌చేంజి పర్మిట్ దాడులకు, రిజర్వుబాంకు అనుమతితో- త్వరలో వీసా ప్రీమియం అంతర్జాతీయ క్రెడిట్ కార్డులను విడుదల చేస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య రంగంలో పాల్గొంటున్న పలు భారతీయ కంపెనీల విజ్ఞప్తి మేరకు, ఈ క్రెడిట్ కార్డుల విడుదలకు దేశంలోని ఏ జస్టిలకు రిజర్వు బాంకు అనుమతి ఇచ్చింది.

వజ్రవిశేష పాషాణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:

వజ్రాలకు మూలాధారమైన కింబర్లైట్ అనే సరికొత్త పాషాణాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో కనుగొన్నారు. హైదరాబాదులోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఈ పాషాణాన్ని కనుగొన్నట్లు భారత జియాలాజికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురించారు. అనంతపురం జిల్లా లత్తవరానికి పడమటిలో మీటర్ల దూరంలో ఈ పాషాణాన్ని కనుగొన్నారు.

ఎదురుకాల్పుల సంఘటనపై ఆర్.డి.ఓ. విచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 11:

వరంగల్‌లో వజ్రమ్మ గుట్టవద్ద ఈ నెల మొదటివారంలో జరిగిన ఎదురుకాల్పుల సంఘటనపై రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ జగన్నాథసింగ్ విచారణ జరుపుతాడు.

పోలీసులతో జరిగిన ఈ ఎదురు కాల్పులలో శ్రీ శ్యామ్ (నెహ్రూ) శ్రీ ఎ. శ్రీనివాస (మురళి) చనిపోయాడు.

ఈ విచారణ నెలరోజుల్లో పూర్తవుతుందని వరంగల్‌జిల్లా కలెక్టర్ తెలియజేశాడు.

అర్జున్‌సింగ్ బీహార్ పర్యటన రద్దు

పాట్నా, సెప్టెంబరు 11:

ఏ.ఐ.సి.సి. (ఐ) ఉపాధ్యక్షుడు శ్రీ అర్జున్‌సింగ్ సెప్టెంబరు 16 నుండి రెండు రోజుల పాటు తాను బీహారులో జరపవలసిన పర్యటనను అనివార్య కారణాల వల్ల రద్దు చేసుకున్నట్టు ఇక్కడ బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) వర్గాలు తెల్పాయి.

వరకట్న విషనాగు కాటు ఫలితం

చావుబ్రతుకుల సంధ్యారాగంలో ప్రమీల

అదోని, సెప్టెంబర్ 11:

కోరిన కట్నం తీసుకురానందుకు తాళి కట్టిన భర్త, అత్తగారు, అడపడుచులు ఆరళ్ళను, వారు పెట్టే చిత్ర హింసలను భరించలేని 18 ఏళ్ళ ప్రమీల ఆగస్టు 31వ తేదీనుంచి కాలిన గాయాలతో స్థానిక ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య ఊగిసలాడుతోంది.

ఆగస్టు 31వ తేదీ ఉదయం ఆడ గంటలకు యింట్లోనుంచి పొగరావడం గమనించిన యిరుగు పొరుగువాడు ఆ విషయాన్ని ప్రమీల అత్త, అడపడుచుల చెవినేశాడు. వారు అప్పుడు యింట్లోకి వెళ్ళి మంటలలో కాలిపోతున్న ప్రమీలను ఆస్పత్రిలో చేర్చారు.

ప్రమీల వీపు, ఛాతి, మొహం, ఉదరం, చేతులు దాదాపుగా అన్ని అవయవాలు కాలిపోయాయి. డాక్టరమ్మ కథనం ప్రకారం ఆమె బతుకుతుందన్న గ్యారంటీ లేదు. ఆస్పత్రిలో చేర్చిన రోజే ప్రమీల అదోని మెజిస్ట్రేటుకు మరణ వాంగ్మూలం యిచ్చింది. కట్టుకున్న భర్త, అత్త, అడపడుచులు కట్నం కోసం తనను పెట్టే బాధలు భరించలేక వొంటిమీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకొన్నానని వాంగ్మూలంలో వివరించినట్టు తెలిపింది.

పోలీసులు ప్రమీల భర్త, అత్త, అడపడుచులను అరెస్టు చేశారు. కాని మహిళలను పూచీకత్తుమీద వదిలి పెట్టినట్టు తెలిసింది.

ప్రమీల ప్రస్తుతం మాట్లాడే స్థితిలో లేదు. ఆమె పరిస్థితి దినదినానికి విషమిస్తోంది. మృత్యువుకు చేరువవుతోంది.

ప్రమీల ఆత్మహత్య చేసుకోలేదని ఆమె తలిదండ్రులు లక్ష్మి, ఈరన్న ఆరోపించారు. భర్త, అత్త, అడపడుచులు ఆమె మీద కిరసనాయిలు పోసి నిప్పంటించారని చెప్పారు. ప్రమీలను వారు రైలులోంచి కిందికి తోసి చంపుతామని బెదిరించారని, ఆ బెదిరింపును అవరణలో పెట్టలేనివారిప్పుడు ఈ హతుకానికి తలపడ్డారని వివరించారు.

హత్యా ప్రయత్నాన్ని ఆత్మహత్యా యత్నంగా చిత్రించి కేసు కాకుండా చేయడానికి అత్తింటి తరపు ధనవంతులు కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు. దోషులను శిక్షించి తమ బిడ్డకు, తమకు న్యాయం కలుగజేయాలని ప్రభుత్వానికి మెజిస్ట్రేటుకు విజ్ఞప్తి చేసుకోగలమని వారు తెలిపారు.

ప్రమీల కర్నాటక రాష్ట్రం ధార్వాడకు చెందిన స్వకుళ పాలెకులస్థురాలు. అదోని నివాసి గోపీతో ఆమెకు బదు నెలల క్రితం వివాహం జరిగింది. ఆమె తల్లిదండ్రులు రెండు తులాల బంగారం, గడియారం, వస్త్రాలు, యితర లాంచనాలతో తమకు వున్నదాంట్లోనే పెండ్లి ఘనంగాచేశారు. అత్తవారింటికి ప్రమీలను పంపిన కొద్దిరోజులకే మరికొంత కట్నం తీసుకురావలసిందని ఆమె మీద వత్తిడి ఎక్కువయింది తలిదండ్రులు ఈరన్న లక్ష్మి తెలిపారు. (కం).

తరగతుల బహిష్కరణ కొనసాగింపు : 16న గుంటూరులో సమితి తుదినిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 11:

ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణ సమితి నాయకత్వంపై తీవ్రస్థాయిలో ద్వజమెత్తిన వైద్యకళాశాలల విద్యార్థులు ప్రస్తుత ఉద్యమం కొనసాగించే విషయమై యీ నెల 16న జరిగే రాష్ట్రస్థాయి సదస్సులో తుది నిర్ణయం తీసుకుంటారు.

అధ్యక్షుడు శ్రీ సాయికిశోర్ చౌదరినీ, కార్య నిర్వాహక అధ్యక్షుడు శ్రీ రవీందర్‌రెడ్డినీ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ఆర్.పి. రెడ్డిని వారు "అమ్ముడుపోయిన వ్యక్తులు"గా విమర్శిస్తూ ఉద్యమాన్ని పీడుగా ద్రోహి వ్యాఖ్యానించారు.

రెడ్డి హాస్టల్‌లో నిన్న అర్ధరాత్రిదాకా జరిగిన తర్జనభర్జనల మూలంగానే సమ్మె ఉద్యమాన్ని కొనసాగించమని వారు సయుక్తంగా ప్రకటించారని వారు పేర్కొంటూ తాము 19వ తారీఖుదాకా తరగతులకు హాజరుకాదలచుకోలేదనీ, ప్రస్తుతానికి ఉద్యమాన్ని మాత్రం విరమించుకున్నామని తెలిపారు.

ఉస్మానియా, గాంధీ, రంగరాయ, ఆంధ్ర, గుంటూరు మెడికల్ కాలేజీల విద్యార్థులు సైతం ఉద్యమాన్ని విరమించారనీ, వారు కూడ 19 తేదీ తర్వాత సంచి తరగతులకు హాజరవుతారని వారు చెప్పారు.

ఉద్యమాన్ని కొనసాగించమని శ్రీ రవీందర్‌రెడ్డి ప్రభృతులు చేసిన ప్రకటన గూర్చి వారితో ప్రస్తావించినప్పుడు "మేము వ్యాఖ్యానించం... మమ్మల్ని అడక్కండి" అంటూ వారు తమ కోపాన్ని ప్రదర్శించారు.

ఈ నెల 16వ గుంటూరులో గానీ, హైదరాబాద్‌లోగానీ జరిగే రాష్ట్రస్థాయి సదస్సులో పెంచిన రిజర్వేషన్ల ఉత్తర్వులు రద్దుచేసే విషయంతోపాటు వాయిదులమని చెప్పుకుంటున్న వ్యక్తులు ప్రవర్తించిన తీరును కూడ చర్చిస్తామని కొందరు వైద్యవిద్యార్థులు తెలిపారు.

ఇదిఇలా వుండగా సంఘర్షణ సమితి నాయకులు చేసిన ప్రకటన మేరకు చాలా కాలేజీల విద్యార్థులు ఇవాళే కూడ తరగతులకు హాజరవలేదు. అయితే ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల, కొన్ని పాఠశాలల విద్యార్థులు మాత్రం తరగతులకు హాజరియ్యారు.

నగర శాఖ కన్వీనర్ డా. తపాడియా సైతం ఉద్యమాన్ని ప్రస్తుతం విరమించటానికి అంగీకరించారని ఉస్మానియా-గాంధీ వైద్య కళాశాలల ప్రతినిధులు పేర్కొన్నారు.

నవనిర్మాణ సమితి రెండవ రాష్ట్రస్థాయి సదస్సు ఈ నెల 16న గుంటూరులో జరుగుతుందనీ, అప్పటివరకు ఉద్యమంలో భాగంగా కళాశాలలను, పరీక్షలను బహిష్కరించమని సమితి ఉపాధ్యక్షుడు శ్రీ వి. సుధీర్‌కుమార్ చౌదరి, సంయుక్త కార్యదర్శి శ్రీ దామోదరరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వానికీ, సంఘర్షణ సమితికి కుదిరిన ఒప్పందానికి ఒక రూపమివ్వటానికే సమితి ఈ నెల 16 వరకు ఉద్యమాన్ని వాయిదా వేసిందని వారు పేర్కొంటూ, అవగాహనను చిత్తశుద్ధితో అమలుపరుస్తామని చెబుతున్న ప్రభుత్వం వివిధ వర్గాలతో చర్చలు జరుపుతూ అనుమానాలను రేకెత్తిస్తున్నదని విమర్శించారు.

రిజర్వేషన్ల పెంపుదల ఉత్తర్వును రద్దు చేసేదాకా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు చెప్పారు.

హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేయాలని, పెంచిన రిజర్వేషన్ల ఉత్తర్వును రద్దు చేయరాదనీ, వెంటనే కులాల వారీగా జనాభా లెక్కలను సేకరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యాసంస్థలను బహిష్కరించండి

హైకోర్టు తీర్పుకు విరుద్ధంగా విద్యా సంస్థలను బహిష్కరించమని సంగ్రామ పరిషత్ నగర శాఖ కన్వీనర్ శ్రీ వై. శంకర్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

ఇది ఇలా వుండగా విర్మల్ పట్టణంలో గత 9న కొందరు దుండగులు పరిషత్ కార్యకర్తలపై కత్తులతో దాడి చేయటం వల్ల న్యాయ విచారణ జరపమని ప్రధాన కార్యదర్శులు శ్రీ శ్రీహరి, శ్రీ కొమ్మిరెడ్డి రామచందర్ కోరారు.

సమ సంగ్రామ పరిషత్ జన చైతన్య కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 11:

, ఎలహీనవర్గాల వారికి జరుగుతున్న అన్యాయాల గురించి రిజర్వేషన్ల వ్యవహారాన్ని గూర్చి వివరించటానికి ఆంధ్రప్రదేశ్ సమసంగ్రామ పరిషత్ "జనచైతన్య" అనే కార్యక్రమాన్ని చేపట్టడానికి నిర్ణయించుకొంది.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య ఒక పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని పేర్కొంటూ ఈ నెల 12 నుంచి 20 దాకా "జనచైతన్య" కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాలను రాష్ట్ర కార్యవర్గం పర్యటించి అసలు విషయాన్ని ప్రజలకు వివరిస్తుందని తెలిపాడు.

భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించటానికి, ఈ మధ్యకాలంలో ఉత్పన్నమైన పరిణామాలను పరిశీలించుకోవటానికి 12వ తారీఖున రాష్ట్ర కార్యవర్గం సమావేశమవుతుందని ఆయన చెప్పాడు.

హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేయాలని, పెంచిన రిజర్వేషన్ల ఉత్తర్వును రద్దు చేయరాదనీ, వెంటనే కులాల వారీగా జనాభా లెక్కలను సేకరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

లాకప్ మరణంపై న్యాయవిచారణ

నల్గొండ, సెప్టెంబర్ 11:

తుంగుర్తి పోలీసుస్టేషన్ లాకప్‌లో యీ నెల 6వ తేదీన గొట్టిపర్లి గ్రామస్థుడు మూసర్ల అంజయ్య మరణించిన సంఘటనపై విచారణకు జిల్లా రెవెన్యూ అధికారి, ఆదనపు జిల్లా మేజిస్ట్రేటు శ్రీ ఎం. శ్రీనివాసులురెడ్డిని నియమించాడని నల్గొండ జిల్లాకలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటు శ్రీ వి. వి. వ్యాసనారాయణ తెలిపాడు. విచారణలో పోలీసు కాల్పులకు, ఇతర సంఘటనలకు దారితీసిన పరిస్థితులను గూడా ధర్యాప్తు చేస్తాడు.

ఉత్తర్వు రద్దుచేసేదాకా ఉద్యమం

అళ్ళగడ్డ, సెప్టెంబర్ 11:

హెచ్చించిన రిజర్వేషన్ల ఉత్తర్వును హైకోర్టు కొట్టివేసిన వార్త తెలియగానే నవసంఘర్షణ సమితి కార్యకర్తలు పట్టణంలో మిఠాయిలు పంచారు. హైకోర్టు తీర్పుపై సమితి కన్వీనరు శ్రీ శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యానిస్తూ యిది సమితికి నైతిక విజయమన్నారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి మద్దతు యిచ్చిన వారందర

ఖైరతాబాదులో పే అండ్ అకౌంట్సు కొత్త శాఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 11:

ఖైరతాబాదులోని ఎం. సి. హెచ్. కాంప్లెక్స్‌లో పే అండ్ అంకౌంట్స్ కొత్తశాఖ కార్యాలయం సెప్టెంబరు 15వ తేదీ నుండి ప్రారంభమవుతుందని పే అండ్ అకౌంట్స్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యాలయంలో విద్యాశాఖ, రోడ్లు, భవనాలు, నీటిపారుదల, టౌన్‌ప్లానింగ్, పురపాలక పరిపాలన, భూగర్భ జలాలు, పౌర సరఫరాల శాఖకు చెందిన క్లయిములన్నింటిని చెల్లిస్తారు. సంబంధిత శాఖలు సెప్టెంబరు 15వ తేదీ నుండి తమ బిల్లులను ఈ కార్యాలయానికి పంపి, చెల్లింపులు పొందవచ్చునని ఆయన కోరారు.

రాజ్యము సైనికులకు కూడా భోజ్యమే కదా!

ఢాకా, సెప్టెంబర్ 11:

బంగ్లాదేశ్ సైనిక దళాలకు రాజ్యాంగ పరమైన పాత్ర కల్పించడం సముచితమని బంగ్లాదేశ్ అధ్యక్షుడు శ్రీ హుస్సేన్ మహమ్మద్ ఎర్షాద్ అభిప్రాయపడ్డాడు.

వచ్చే నెలలో ఎన్నికలు పూర్తయిన తర్వాత సైనిక పాలనకు స్వస్తి చెప్పవలసిన వాగ్దానం చేసిన శ్రీ ఎర్షాద్, దేశ పాలనలో సైనికులకు కూడా తగిన భాగస్వామ్యం ఉండాలని అన్నాడు. అయితే వాడు నిర్వహించాల్సిన పాత్ర ఎమిటో ఆయన స్పష్టం చేశాడు.

కరువు నీడలతో మంచినీటి పథకాలు

కడప, సెప్టెంబర్ 11:

పట్టణంలో మంచినీటి సమస్య నివారణకు 97 బోరింగులు మంజూరయ్యాయ' మునిసిపల్ కమీషనరు శ్రీ కె. నుధాకర్ చెప్పారు. కడప్ప నివారణ పథకం కింద మంజూరయిన నాలుగు లక్షలు వినియోగించి బోరింగులు పైపులైన్లు వేశామన్నారు. (కం)

రోలర్ ఫోర్ మిల్స్‌పై కంట్రోళ్ల తొలగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:

గోధుమ రోలర్ ఫ్లోర్ మిల్స్‌పై కంట్రోళ్లను ప్రభుత్వం తొలగించింది. వైనెస్సులున్న మిల్లులు తమ స్థోమతకనుగుణంగా 5 శాతం గోధుమలు వండివట్ట వచ్చు.

వైనెస్సులేని రంగంలోని రోలర్ మిల్లులు తయారుచేసే ఉత్పత్తుల పరిమాణంపై ఎలాంటి నిర్బంధాలు లేవు.

ప్రభుత్వోద్యోగులకు వాయిదాల పద్ధతిపై వస్తువులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 11

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కొత్తగా అనేక రకాల విక్రయాలను చేపట్టాలని సంకల్పించడంతోపాటు ప్రభుత్వ నిబంధికి వాయిదాల పద్ధతిపై వస్తువుల అమ్మకాన్ని గూడా ప్రారంభించింది.

వాయిదాల పద్ధతిపై వస్తువుల విక్రయ పథకాన్ని మొదట్లో జంగనగరాలలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థలు, జాతీయం చేయబడిన బాంకులు, భీమా సంస్థలు, రైల్వే ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన నిబ్బందికి వర్తింప చేస్తాడు.

కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఎన్. జె. యశస్వి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. అన్వర్ పత్రికలవారికి ఈ పథకాన్ని గూర్చి వివరిస్తూ కొన్నాళ్ళ బట్టి వడ్డీ వుంటుంది. వస్తువు కొనుగోలు చేసినవారి వేతనం నుండి నెలసరి వాయిదా మొత్తం వసూలు చేస్తాడు.

తమ సంస్థ ఏడాదిలోగా చితూరు జిల్లాలో ఎగుమతులకు పనికి వచ్చే గ్రేనేడ్ పాలిషింగ్ యూనిట్ రు. 1.2 కోట్ల వ్యయంలో నెలకొల్పుతున్నట్లు వారు చెప్పారు.

ఇతర రాష్ట్రాలనుండి వచ్చే అల్లిక వస్తువులను, బిస్కట్లు అమ్మకాలను గూడా సంస్థ మూడు మాసాల్లో చేపడుతోంది.

ఇప్పుడు సప్లయిచేస్తున్న లేపాక్షి నోటు పుస్తకాలతోపాటు బహిరంగ మార్కెట్‌లో కొనుగోలుచేసిన నాణ్యమైన కాగితంతో 'లేపాక్షి' నందిపేరుతో డీలర్స్ నోటు పుస్తకాలను ఈ అక్టోబరు నెలాఖరునుండి విక్రయించాలని సంస్థ నిర్ణయించింది.

180 పేజీల లేపాక్షి నోటు పుస్తకం రు. 3లు ఉండగా, డీలర్స్‌నోటుపుస్తకం ఖరీదు రు. 3_15లు ఉంటుంది.

వచ్చేసంవత్సరం విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ వస్తువుల విక్రయాన్ని గూడా చేపట్టాలని నిర్ణయించినట్లు వారు చెప్పారు.

ఈ సంస్థ గత సంవత్సరం రు. 10 కోట్లు వ్యాపారంచేసి రు. 40 లక్షలు లాభాన్ని ఆర్జించింది. వచ్చేయూదేళ్లలో సంస్థ రు. 30 కోట్ల వ్యాపారం చేస్తుందనీ, 1989 నాటికి రు. కోట్ల లభంగానలదని ఆశిస్తున్నట్లు వారువివరించారు.

సంస్థ బస్‌లు కొనుగోలు చేసి వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని గూడా నిర్ణయించామనీ, ఇందువల్ల సంస్థ పన్ను చెల్లింపు నుండి మినహాయింపు లభిస్తుందని వారు అన్నారు.

ఆక్కౌంటింగ్, ఇంటాప్రొసెసింగ్‌లో కంప్యూటర్లను ప్రవేశ పెట్టాలను కొంటున్నట్లువారు చెప్పారు.

రైతులకు రు. 75 కోట్లు రబీ రుణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 11:

రాష్ట్రంలో రబీ రుణాలకి సహకార సంస్థలద్వారా రు. 75 కోట్లను స్వల్పకాలిక రుణాలుగా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సహకార శాఖ మంత్రి శ్రీ పై. రామకృష్ణుడు తెలిపారు.

గోదావరివరదలవల్ల తూర్పు, పశ్చిమ గోదావరి, జిల్లాలు తీవ్రంగా దెబ్బతిన్నందున రబీకాలంలో రు. 75 కోట్లేగాకుండా లేదనకుండా రుణాలు ఇస్తామని శ్రీ రామకృష్ణుడు గురువారం సచివాలయంలో పత్రికలవారికి చెప్పాడు.

వరదదెబ్బ తిన్న తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలో 1986రబీ కాలానికి రు. 31 కోట్లు స్వల్పకాలిక రుణాలు పంపిణీచేశామనీ, ఇందులో దాదాపు రు.20కోట్లు పంటల భీమాపథకం క్రింద కవర్ అయిందని ఆయనచెప్పాడు.

పంటల భీమాపథకం క్రిందకు రాని ప్రాంతాలలో ఇచ్చిన స్వల్పకాలికరుణాలను మధ్యకాలిక రుణాలుగా మార్చుచేస్తామని మంత్రి చెప్పాడు. అంతేగాక పంటల భీమాపథకం క్రిందచేరి నష్టపోయిన భీమా మొత్తం రాని రైతులకు గూడా స్వల్పకాలిక రుణాలనుమధ్యకాలిక రుణాలుగా మారుస్తామన్నాడు.

పంటల భీమా పథకానికి ప్రస్తుతం మండలాన్ని యూనిట్‌గా పరిగణిస్తున్నారనీ, అయితే గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందని మంత్రి చెప్పాడు.

వరద ప్రాంతాలలో పాక్షికంగా దెబ్బతిన్న పంటలను కాపాడుకొనేందుకు రు. 5 కోట్ల మేరకు ఆదనంగా పంట రుణాలను రైతులకు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పాడు.

వరద ప్రాంతాలలో రైతులకు 16 రకాల పనుల నిమిత్తం రు. 25 కోట్లు దీర్ఘకాలిక రుణాలుగా ఇచ్చే కార్యక్రమం రూపొందించినట్లు శ్రీ రామకృష్ణుడు చెప్పాడు.

వ్యవసాయ బావుల పూడిక తీసివేసి, మరమ్మతులు, పంపుసెట్ మరమ్మత్తు, తిరిగి కొనుగోలు, పొలాలలో ఇసుక మేటల తొలగింపు, పొగాకు బేరన్‌ల పునర్నిర్మాణం, మరమ్మత్తులు, పాడి పశువులు, ఎద్దు కొనుగోలు, అరటి తోటల పెంపకం, పశువుల పాకల నిర్మాణం, నాటుమళ్లు, చెరువుల మరమ్మతు వంటి కార్యక్రమాలకు ఈ రుణాలను ఇస్తాడు.

భారీఎత్తున వరదలు వచ్చినందున గతంలో యిచ్చిన దీర్ఘకాలిక రుణాల వసూళ్లను వాయిదా వేయవలసిందిగా "నాబార్డ్"ను కోరుతున్నట్లు మంత్రి చెప్పాడు, గతంలో ఈ రుణాలన్నీ దాదాపు రు. 12 కోట్లు యివ్వడం జరిగిందన్నాడు.

ఇచ్చంపల్లిని ఏడవ ప్రణాళికలో చేర్చాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 11:

ఇచ్చంపల్లి ప్రాజెక్టును ఏడవ ప్రణాళికలోచేర్చి దీని నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సమగ్ర పోలవరం, ఇచ్చంపల్లి కార్యాచరణ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి గురువారం పత్రికలవారితో మాట్లాడుతూ, వరదల నివారణకి, పాపికొండల్లోయ సాగులోకి వచ్చేందుకు, విద్యుత్ ఉత్పత్తికిరోహదం చేసే ఇచ్చంపల్లి ప్రాజెక్టును పోలవరం ప్రాజెక్టుకంటె ముందు గోదావరి నదిపై నిర్మించాలని డిమాండ్ చేశారు.

పోలంపాడు ప్రాజెక్టును తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని శ్రీ రెడ్డి ఆరోపించాడు. ఈ ప్రాజెక్టుకు రెండవ దశ అనేది లేదనీ, 1982లో ఈ ప్రాజెక్టుకు రు. 40కోట్లు కేటాయించగా, 1983 లో రు. 5 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని ఆయన చెప్పాడు.

ఈ ప్రాజెక్టు వల్ల పరీవాహక ప్రాంతాల ఎకరాలు సాగులోకి రావలసి ఉండగా దీని నిర్మాణం సరిగా జరక్క, నిధులు సరిగా లేనందు వల్ల ఇంతవరకు అదనపు ఎకరాలేసాగవుతున్నాయని ఆయన తెలిపాడు.

పోలంపాడు నుండి వచ్చే కాకతీయ కాలువను సూర్యాపేట తాలూకాలోని మూసీనది వరకు పొడిగించి, ఆ నీటిని ఆ నదిలోకి పంపాలని ఆయన కోరాడు.

అంతేగాకుండా ఈ కాలువకు ఎగువన సమాంతర కాలువను త్రవ్వాలనీ, అవసరమైనచోట్ల బాలెన్సింగ్ రిజర్వాయర్లను నిర్మించాలని శ్రీ రెడ్డి డిమాండ్ చేశాడు.

కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, మెదక్ జిల్లాల ప్రముఖులతో సమగ్ర పోలంపాడు, ఇచ్చంపల్లి కార్యాచరణ సంఘాన్ని శ్రీ రెడ్డి ఏర్పాటుచేశాడు.

ఈ సంఘానికి సర్వ శ్రీ కె.వరదారెడ్డి కె. మధుసూదన రెడ్డి, మహమ్మద్ వంపుద్దీన్, చక్రపాణి ఉపాధ్యక్షులుకాగా, సర్వ శ్రీ పి. రామబ్రహ్మం, జి. విద్యాసాగర్ రెడ్డి, పి. లక్ష్మయ్య కార్యదర్శులు. శ్రీ కె. బాల్‌రెడ్డి కోశాధికారి ఈ సంఘంలో 66 మంది సభ్యులు ఉన్నారు.

కార్యాచరణ సంఘ సదస్సు ఈ నెల 15న మార్కాపేటలో జరుగుతుంది. ఇందులో భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ధారిస్తాడు.

పత్రికా ప్రతినిధుల సమావేశానికి శాసన సభ్యులు శ్రీ ఆర్.సుధేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు శ్రీ కాసాని నారాయణ, పి. రాజం, పి. రామబ్రహ్మం హాజరయ్యారు.

తమ కార్యక్రమంలో ఇతర రాజకీయ పార్టీల సహకారాన్ని కోరే విషయంపై 15న జరిగే సదస్సులో ఒకనిర్ణయం తీసుకుంటారు.

బృందావన్ గార్డెన్స్ నగరానికి తరలి వచ్చాయి

హైదరాబాదు, సెప్టెంబరు 11:

ప్రపంచ ప్రఖ్యాతిపొందిన మైసూరులోని బృందావన్ గార్డెన్స్ ఇప్పుడు హైదరాబాదుకు తరలివచ్చేసాయి.

జంట నగరాలలో పది రోజులపాటు నిర్వహింపబడుతున్న గణేశ్ ఉత్సవాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా బేగంబజారులో గణేశ్ నవ యువక మండలి నిర్మించిన బృందావన్ గార్డెన్స్ నమూనాను చూడటానికి జనం పరగబడుతున్నారు.

సంగీతాన్ని వినిపించే ఫౌంటెన్లతో మహా బృందావన్ గార్డెన్స్ నమూనా నిర్మింపబడింది. ఈ నిర్మాణానికి 1.5 లక్షలు ఖర్చయినట్లు అంచనా. ఈ నమూనా జనాన్ని ముఖ్యంగా స్త్రీలు, పిల్లలను అమితంగా ఆకర్షిస్తున్నది.

క్రిందటేడాది ఈ మండలి స్వర్ణ దేవాలయం నమూనాను నిర్మించింది. పూజె, కలకత్తాల నుండి ప్రత్యేకంగా ఆర్టిస్టులను రప్పించి వారిచేత బృందావన్ గార్డెన్స్ నమూనాను తయారుచేయించినట్లు నిర్వాహకులు తెల్పారు.

దర్శనానికి నిర్వాహకులు పది రూపాయలు ప్రవేశ రుసుం పెట్టారు, ఇలా అమ్మిన టిక్కెట్లన్నిటినీ అదృష్ట రోజున డ్రా తీస్తారు. ఈ లాటరీలో మొదటి బహుమతి క్రింద ఒక కైనటిక్ హోండా స్కూటర్ నిస్తారు.

'లాటరీ టికెట్లు ద్వారా దర్శనం' చేసుకునే పద్ధతి నగరంలోని మరికొన్ని ప్రాంతాలలో కూడా కనిపిస్తున్నది.

'ఈ సారి వినాయక విగ్రహాలలో కనబడుతున్న ప్రత్యేకత ఎమిటంటే వినాయకుడు రకరకాల ఆకారాలలో, రకరకాల భంగిమలలో కనబడుతున్నాడు. పురాణాలలో చెప్పబడిన రీతిలో కాకుండా నిర్వాహకులు తమకు నచ్చిన రీతిలో గణేశ్ విగ్రహాలను తయారు చేయించుకున్నట్లు తోస్తున్నది. మహిళ్వాన్ గణేశుడు, నాట్యం చేస్తున్న నివాయకుడు, శేష నాగగణేశుడు, చివరికి డిస్కో గణేశుడిని కూడా ఈ విగ్రహాలలో చూడవచ్చును.

కె సి కాల్వకు నవంబరు దాకా నీరు వదలాలి

సంగ్యాల, సెప్టెంబర్ 11:

కడప-కర్నూలు కాలువకు నవంబరు వరకూ నీరు వదలాలని నంద్యాల కూడు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పోలిశెట్టి, ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, ఈ ప్రాంతంలో దాదాపు 20 చెరువుల కింద ఎండిపోతున్న మాగాణి పైర్లను దున్ని వర్షాధారపు పంటలు వేస్తున్నారు. ఈ దుస్థితిని నివారించడానికి కె.సి. కాల్వకు వెంటనే నీరు విడుదలచేయాలని ఆయన కోరారు. (కం)

రాశి సిమెంటు వస్త్రాల పంపిణీ

హైదరాబాదు, సెప్టెంబరు 11

ఉభయగోదావరి జిల్లాలలో వరదలకు గురైన 30గ్రామాలలోని 50వేలమంది వరద బాధితులకు రు. 10 లక్షలు విలువైన చీరలు, దోవతులను రాశి సిమెంటు లిమిటెడ్ వారు పంపిణీ చేశారు, ఈ వస్త్రాలను రాశి సిమెంటు,మిటెడ్ వైస్‌చైర్మన్ శ్రీ పి.వి.ఎల్, తిమ్మరాజు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్.కె.పి.రాజు ఉభయగోదావరి జిల్లాలలో పర్యటించి వరద బాధితులకు పంచారు.

నేడే చూడండి!
విజయవంతమైన 73వరోజు

తారకరామ హైదరాబాద్
2-30 6-15 9-30
మనోహర్ సికింద్రాబాద్
2-15 6-30 9-30
కిన్నెరసాని
ఖమ్మం (ఉదయం ఆటలు)
రామయ్య చిత్రమందిర్
వరంగల్ (ఉదయం ఆటలు)
ప్రేమ్ టాకీస్ నల్గొండ
ప్రభాత్ నిజామాబాద్
(ఉదయం ఆటలు)
హనుమాన్ భవానీ
మహబూబ్‌నగర్ భద్రాచలం
అడ్వాన్స్ బుకింగ్ :- తారకరామ థియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.
— రామకృష్ణ రిలీజ్

"బాలరంజని"
తప్పక చదవండి

నేడే ఉదయంఆటతో బ్రహ్మాండమైనవిడుదల
నేటి నుండి 14వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు
గమనిక :- ఈ చిత్రంపై ప్రత్యేక కార్యక్రమం ఈ రోజు రాత్రి 9_30గం.ల నుండి 10 గం.ల మధ్యలో హైదరాబాద్ వివిధ భారతి వాణిజ్య ప్రసార విభాగం నుండి విని ఆనందించండి.

మురళీమోహన్ సమర్పణలో
శ్రీజయభేరి అర్పణ వెలువడుతున్న
కొత్తపేట రవికుమార్
శ్రీవేణు ఫిల్మ్స్
శ్రీనివాసఫిల్మ్స్ మాగంటివెంకటేశ్వరరావు సమర్పణ
శివరాత్రి
సంధ్య 35 ఎం ఎం హైదరాబాద్
11_00 2_15 6_00 9_00
అంజలి సికింద్రాబాద్
11_00 2_15 6_00 9_00
మీరా డీలక్స్ ఖైరతాబాద్
11_00 2_15 6_00 9_00
శీష్‌మహల్ అమీర్‌పేట
11_45 3_00 6_45 9_45
కుమార్ 70 ఎం ఎం కాచిగూడ
రోజూ 2 ఆటలు ఉ. 10_30 & మ.1_30
సురేష్ నిజాంపేట్‌మండి
12_00 3_00 6_45 9_45
వెంకటాద్రి దిల్‌సుఖ్‌నగర్
12_00 3_00 6_45 9_45
రాధిక వరంగల్ శ్రీదేవి కొత్తగూడెం
నటరాజ్ కరీంనగర్ అశోక్ నిజామాబాద్ కిన్నెరసాని ఖమ్మం
—శ్రీనివాస ఫిలింస్

నేడే విజయవంతమైన 100 వ రోజు

దర్శకత్వం: డి.వి.నరసరాజు M.A. దర్శకత్వం: పి.కోదండరామిరెడ్డి

సంధ్య 70mm ఎ/సి హైదరాబాద్
(ఉ. 11_15 గం.ల)
అప్సరథియేటర్ లాలాగూడ
2-30 6-00 9-00
నవీన్ థియేటర్ వరంగల్
నటరాజ్ డీలక్స్ నిజామాబాద్
(ఉదయంఆటలు)
రాఘవ మహల్ ఖమ్మం (ఉదయం ఆటలు)
— శ్రీ నేవనల్ ఆర్ట్ పిక్చర్స్

నేడే చూడండి నేడే చూడండి
రోజు 3 ఆటలు
గమనిక : కొత్తసినిమా విడుదలయిన సందర్భంగా సంధ్య 35 ఎంఎం థియేటర్లో ఉదయం ఆటలు ప్రదర్శింపబడవు. తిరిగి 15_9_86 సోమవారం నుండి ప్రదర్శింపబడును.

అమరావతి ఆర్ట్స్
చిన్న ఇల్లు
కె.భాగ్యరాజ్ ఇళయరాజా సైమన్ శ్రీనివాసులు
మీరా ఎ/సి 2_30 6_00 9_00
15_9_86నుండి ఉ. 11_30 గం.కు
రాజేశ్వర్ సికింద్రాబాద్ సీతారాం వరంగల్(ఉదయం ఆటలు)
— నైజాం : శ్రీ కాయికృష్ణ

నేడే బ్రహ్మాండమైన విడుదల

ప్రతి ఒక్కరూ గొప్పగా వర్ణించిన చిత్రం
మనస్సును రంజింపచేసే సంగీతం
"నాస్"
ఖాన్ సంజయ్ దత్, కుమార్‌గౌరవ్, అమ్రిష్‌పురి, పూనమ్ ఢిల్లాన్, సూరజ్, సంకల్ ఉదాస్ & పరేష్ రావల్
రాజేంద్రకుమార్ సమర్పణ
నాస్
వేటి నుండి ఆదివారం వరకు
రోజు 4 ఆటలు
సప్న 35mm ఎ/సి హైదరాబాద్
11_30 2_45 6_00 9_00
నటరాజ్ 70mm ఎ/సి సికింద్రాబాద్
11_30 2_30 6_00 9_00
సూరజ్ ఎ/సి
12_15 3_15 6_30 9_30
షామ్ ఎ/సి
9_30
అడ్వాన్స్ బుకింగ్ :- రద్దీ ఎక్కువగా వుంది. సప్న నందు ఉ. 11 గం.ల నుండి మ. 1 గం. వరకు మాత్రమే. నటరాజ్ & షామ్ నందు ఉ. 11 గం.ల నుండి 1 గం. & సా. 4 గం.ల నుండి 6 గం.ల వరకు గలదు. సూరజ్ నందు ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును. —పివిక్కి ఎంటర్ ప్రైజెస్ విడుదల

విజయవంతమైన 24వ సంయుక్త వారం
రోజు 3 ఆటలు

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్
2_30 6_00 9_00
అంజలి సికింద్రాబాద్
రోజూ ఉదయం
ఉ. 11_00 గం.లకు
కాకతీయ 70mm
(వరంగల్)
సుందర్
(ఖమ్మం)
వెంకటేశ్
(సిద్దిపేట)
నటరాజ్
నిజామాబాద్
బాలకృష్ణ కరీంనగర్
(ఉదయం ఆటలు)
శ్రీరామ
కొత్తగూడెం
నటరాజ్ నల్గొండ
నర్తకి
మహబూబ్‌నగర్
కవిత 70mm
(గోదావరిఖని)
అడ్వాన్సుబుకింగ్ :- సుదర్శన్ 35ఎంఎం లో రోజూ ఉ. 11 గం.ల నుండి మ. 12 గం.లవరకు & సా. 4నుండి 5 గం.ల వరకున్నూ గలదు.
నైజాం : సురేష్ ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్

ఆదర్శ గృహిణి "సదాసుహాగన్"

తాడేపల్లి రామారావు దర్శకత్వంలో విద్యశ్రీ ఫిలింస్ నిర్మించిన "సదాసుహాగన్" హిందీ వర్ణ చిత్రంలో భార్య భర్తల మధ్య ఉండవలసిన అవగాహన, అనురాగాన్ని తల్లిదండ్రులకు పిల్లలవల్ల ఉండవలసిన బాధ్యతలను చక్కగా వివరించారు. ఆదర్శ దంపతులంటే అర్థమేమిటో యీ చిత్రం చూసినవారికి చక్కగా అర్థమవుతుంది.

స్వయం కృషితో పైకి వచ్చిన రాజశేఖర్, అతని భార్య లక్ష్మి ఆదర్శ దంపతులుగా అందరి మన్ననలు పొందుతారు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెతో వారి సంసార జీవితం ఆనందంగా సాగిపోతూ ఉంటుంది. పిల్లలకు అన్ని సౌకర్యాలను అందించడంతోపాటు వారిని మంచి క్రమ శిక్షణలో పెంచుతారు. కాని పిల్లలు పెద్దవారై స్వంత అభిప్రాయాలు ఆచరణలో పెట్టడంతో వారి సంసార నావ కష్టాల కడిలో ప్రవేశిస్తుంది.

పెద్దకొడుకు ఒక డాన్సర్‌వలలో పడి, చిన్న కొడుకు దొంగగా మారి ఇల్లు విడిచి పోతాడు. తల్లిదండ్రులు కుదిర్చిన పెళ్ళి చేసుకోనని కూతురు తిరస్కరిస్తుంది. ఇన్ని కష్టాల మధ్య తన భార్య లక్ష్మికి రక్షగా నేనుండు ఉందని శేఖర్‌కు తెలుస్తుంది, భార్యకు మనశ్శాంతి కలిగిందనికి ఇల్లు విడిచి పోయిన కుమారులను ప్రతిమాలి ఇంటికి తీసుకొని వస్తాడు, భార్యను రక్షించుకోవడానికి తన యావదాస్తి విధార పోయడానికి సిద్ధపడతాడు.

భార్యా భర్తల మధ్యఉండవలసిన అనురాగ బంధానికి ప్రతీకగానిలిచిన యీ చిత్రంలో ఆదర్శ దంపతులుగా జితేంద్ర, రేఖ, ఇతర పాత్రలలో గోవింద, అనూరాధ పటేల్, ఉత్పల్‌దత్, అరుణా ఇరాని తదితరులు నటించారు, సంగీతం, లక్ష్మీకాంత్-ప్యారేలాల్.

శ్రీ విశ్వానంద్ ఫిలింస్ ద్వారా యీ చిత్రం జంటనగరాలలో దిల్షాద్, ఉషా, మిలన్, ఆనంద్, షాం, విమల్, తిరుమల థియేటర్లలో విడుదలయింది.

(ఎస్. వి. ఆర్.)

మధ్య 12_45, 4.00 ఉన్నత విద్యా కార్యక్రమం
సా॥ 6_30 వీణావాద్యం
6_55 వ్యవసాయ దారుల కార్యక్రమం
7_13 జానపద గీతాలు
7_20 భక్త రామదాసు నాటిక
7_30 వార్తలు
7_45 మహిళా కార్యక్రమం
8_05 చిత్రహార్

జాతీయ కార్యక్రమాలు

8_40 సమాచార్
9_00 కథాసాగర్
9_30 ఆంగ్లంలో వార్తలు
9_50 రాగదర్బారి
10_20 మాంచి కాల్లో - కాదు పందాలు.
11_20 ముఖ్యవార్తలు

రాశి సిమెంటు వస్త్రాల పంపిణీ

హైదరాబాదు, సెప్టెంబరు 11

ఉభయగోదావరి జిల్లాలలో వరదలకు గురైన 30గ్రామాలలోని 50వేలమంది వరద బాధితులకు రు. 10 లక్షలు విలువైన చీరలు, దోవతులను రాశి సిమెంటు లిమిటెడ్ వారు పంపిణీ చేశారు, ఈ వస్త్రాలను రాశి సిమెంటు,మిటెడ్ వైస్‌చైర్మన్ శ్రీ పి.వి.ఎల్, తిమ్మరాజు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్.కె.పి.రాజు ఉభయగోదావరి జిల్లాలలో పర్యటించి వరద బాధితులకు పంచారు.